పోలీసు స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



నవతెలంగాణ-మునిపల్లి

వార్షిక తనిఖీలలో భాగంగా గురువారం జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ కుమార్ తనిఖీ చేశారు. ఐపియస్. పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, పోలీసు స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. పోలీసు స్టేషన్ ఆవరణ, సిబ్బంది ఉండే బ్యారెక్ పరిశుభ్రత, పోలీసు స్టేషన్ రికార్డులను పరిశీలించారు. అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసులను చెక్ చేస్తూ... తగు సలహాలు సూచనలు చేశారు. స్టేషన్ పరిధిలో ఉన్న కేడి, సస్పెక్ట్, లను తరుచూ చెక్ చేస్తూ, ఆన్లైన్ రికార్డు లలో అప్డేట్ చేయాలని సూచించారు. యస్.బి.డబ్ల్యూ ఎగ్జిక్యూషన్ లో ఎలాంటి అలసత్వం చూపరాదని, అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసుల చేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని, నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ త్వరితగతిన పూర్తి చేసి, బాధితులకు అండగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్, సంగారెడ్డి డియస్పి సత్యయ్య గౌడ్, కొండాపూర్ సీఐ చంద్రయ్య, మునిపల్లి ఎస్ఐ, రాజేష్ నాయక్, సిబ్బంది ఉన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మెదక్

1

శుక్రవారం | 18 అక్టోబర్ 2024 | www.navatelangana.com

ధాన్యం కొనుగోలు కేంద్రాలపై మంత్రి సమీక్ష

నవతెలంగాణ-సంగారెడ్డి



జిల్లాలో ఇప్పటివరకు రూ .849 కోట్ల రూపాయలు 98 245 మంది రైతుల బ్యాంకు ఖాతాలో రుణమాఫీ కింద జమ చేసినట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు పడకుండా అవసరమైన అన్ని రకాల చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతితో కలిసి జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు, రుణమాఫీ తదితర అంశాలపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రుణమాఫీ పథకంను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.

సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు



నవతెలంగాణ-సంగారెడ్డి

అక్టోబర్ 19, 20 తేదీలలో జహీరాబాద్ పట్టణంలో జరిగే సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు పిలుపునిచ్చారు. ఆయన 'నవ తెలంగాణ'తో మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో కార్మికులు, రైతులు, పేదలు, కూలీలు మహిళలు దళితులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపైన సీపీఐ(ఎం) పోరాటం చేస్తుందన్నారు. జిల్లాలో కార్మికులకు కనీస వేతనాలు, చట్టపరమైన హక్కులు కావాలని, ప్రమాదాల్లో గాయపడిన కార్మికులకు అండగా నిలబడి పోరాటం చేస్తున్న పార్టీగా సీపీఐ(ఎం) ఉందని తెలిపారు. జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న ధరణి, భూ సమస్యలు పరిష్కారం చేయడంలో రైతాంగం తరుపున నిలబడి పోరాటం చేసిందన్నారు. దళితులు, మహిళలు, ఇతర వర్గాల సమస్యలపైన సీపీఐ(ఎం) పోరాటం నిరంతరం చేసిందన్నారు. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ ముందుకు సాగుతున్న సీపీఐ(ఎం) మహాసభలను జయప్రదం చేయడం కోసం జిల్లా ప్రజానీకం సహకరించాలన్నారు. రెండు రోజులపాటు జరిగే ఈ జిల్లా మహాసభలకు రాష్ట్ర జిల్లా నాయకులు ప్రతినిధులు హాజరవుతారని తెలియజేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల, ప్రజా వ్యతిరేక విధానాలపై, జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై మహాసభలో చర్చించి భవిష్యత్ కర్తవ్యాలను తీసుకోవడం జరుగుతుందన్నారు. మహాసభలను విజయవంతం చేయాలని జయరాజు కోరారు.

సీఎస్ఆర్ నిధులు స్థానిక అభివృద్ధికి కేటాయించాలి

కలెక్టర్ వల్లూరి క్రాంతిని కోరిన ఎమ్మెల్యే జీఎంఆర్



నవతెలంగాణ-పటాన్ చెరు

పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని పరిశ్రమల నుంచి కేటాయించబడిన సిఎస్ఆర్ నిధులను స్థానిక గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి కేటాయించాలని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతిని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ వల్లూరి క్రాంతితో ఎమ్మెల్యే కలిసి పలు అంశాలపై విజ్ఞాపన పత్రం అందించారు. ప్రధానంగా పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని జిన్నారం, గుమ్మడిదల, పటాన్‌చెరు మండలాల పరిధిలో గల వందలాది పరిశ్రమలు తమ లాభాల్లో కొంత భాగాన్ని కార్పొరేట్ సామాజిక బాధ్యత (సి ఎస్ ఆర్)కి కేటాయించి, గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులకు సహకారం అందిస్తున్నారని తెలిపారు. ఈ నిధులను స్థానిక అభివృద్ధికి కాకుండా జిల్లాలోని ఇతర ప్రాంతాలకు కేటాయించడం మూలంగా పరిశ్రమలకు భూములు అందించి కాలుష్యం మూలంగా ఇబ్బంది పడుతున్న స్థానిక గ్రామాల ప్రజలు అభివృద్ధికి దూరమవుతున్నారని తెలిపారు. పరిశ్రమలు నెలకొల్పిన గ్రామాల పరిధిలోనే సిఎస్ఆర్ నిధులు ఖర్చు చేసేలా ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాల పరిధిలో అభివృద్ధి పనులు చేపట్టి బిల్లులు రాక తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, కాంట్రాక్టర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. నూతన పనులు చేపట్టేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో అభివృద్ధి కుంటుపడుతోందని తెలిపారు. పెండింగ్ బిల్లులు త్వరగా చెల్లించేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన కలెక్టర్ త్వరలోనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

విజ్ఞాంతోనే మూఢనమ్మకాల నిర్మూలన

- మంత్రాలు, మూఢనమ్మకాలను నమ్మొద్దు..
- సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు నరేష్,

నవతెలంగాణ - రామాయంపేట



చేతబడి బాణమతి మంత్రాలు మూఢనమ్మకమని, విజ్ఞానంతోనే మూఢనమ్మకాల నిర్మూలన సాధ్యమని సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు ఉప్పులేటి నరేష్ అన్నారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు రామాయంపేట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, సోషల్ వెల్ఫేర్ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఎస్సై బాలరాజు అధ్యక్షతన మానవ విలువలు కాపాడుదాం- మూఢనమ్మకాల నిర్మూలన అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఉప్పులేటి నరేష్, ఎస్సై బాలరాజు హాజరై మాట్లాడుతూ సమాజంలోని మూఢనమ్మకాలను వదిలిపెట్టి, శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుం బిగించాలని అన్నారు. దొంగ స్వాములు, భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆర్థికంగా సామాజికంగా మోసం



చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మూఢనమ్మకాలు లేని శాస్త్రీయ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఉప్పులేటి నరేష్ మాంత్రికులు, భూత వైద్యులు మోసం చేసే కుట్రలను సైన్స్ మ్యాజిక్ షో ద్వారా విద్యార్థులకు ప్రదర్శించి, వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ హిమజ్యోతి, వైస్ ప్రిన్సిపల్ ప్రత్యూష, పోలీస్ సిబ్బంది అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

ధరణి బాధితులకు.. ఎర్రజెండానే అండ





- ధరణి తప్పుల సవరణే లక్ష్యంగా సీపీఐ(ఎం) పోరాటాలు

నవతెలంగాణ-జహీరాబాద్

ఉన్నతాధికారుల వత్తిడిలు, అధికారులు అనాలోచిత విధానంతో ధరణిలో జరిగినటు తప్పుల కారణంగా ఎంతోమంది భూములు ఉన్నవారు నేటికీ రకరకాల సమస్యలతో కార్యాలయాల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. నియోజకవర్గంలోని జహీరాబాద్, ఝరాసంగం, కోహీర్, న్యాల్కల్ మొగడంపల్లి మండలాలతో పాటు ఆందోల్ నియోజకవర్గంలోని రాయికోడ్ మండలాల్లోని పలువురు ధరణి సమస్యల పరిష్కారం కోసం తహసీల్, ఆర్డీవో, కలెక్టర్ కార్యాలయాలతో పాటు కోర్టుల చుట్టూ తిరుగుతూ అలుపెరగని పోరాటాన్ని కొనసాగిస్తూనే ఉన్నారు. నేటికీ ఎంతోమందికి పట్టా పాస్ పుస్తకాలు రాకపోవడం, భూముల్లో సాగులో ఉన్నప్పటికీ రికార్డుల్లో వారి పేర్లు నమోదు కాకపోవడం దేవాదాయ, అసైన్డ్, వక్ఫ్, ప్రభుత్వ భూములు, జాకీర్దార్ భూములు, నవాబుల భూములు, శిఖం భూములు, గ్రామ కంఠం భూములు లాంటి రకరకాల పేర్లతో ధరణిలో నమోదు కావడంతో అలాంటి భూముల్లో పట్టాలు పొంది తరతరాలుగా సాగు చేస్తున్న వారికి సైతం నేటికీ నూతన పట్టా పాస్బుక్కులు రాకపోవడంతో ఆయా భూములను సాగు చేసుకున్న పట్టుకొని కార్యాలయాల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు అలాంటి వారందరు కూడా తమకు ఎర్రజెండానే అండ అని భావించి బాధితులందరూ ఏకమై సీపీఐ(ఎం) అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ నుంచి తహసిల్దార్ కార్యాలయాల వరకు దరఖాస్తులు పెట్టుకొని చివరికి హైకోర్టులకు సైతం వెళ్లి తమ భూములను సాధించుకుంటున్నారు.

కోహీర్ మండలం :

మంచిరెడ్డిపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 81లోని రైతులందరికి కొత్త పాసుబుక్స్ రాలేదు. గ్రామంలో నిరసనలు జరిగినాయి , కోహీర్, తహసీల్దార్ ఆర్డిఓ కార్యాలయం ముందు పలు సార్లు ధర్నాలు జరిపి తమ నిరసనను వ్యక్తం చేశారు. కలెక్టర్ల పర్యటనల్లో కలెక్టర్లను ప్రజాప్రతినిధులను ఘెరావ్ చేయడంతో చివరికి ఫారెస్ట్ రెవెన్యూ అధికారులు జైంట్ సర్వే నిర్వహించారు. దీనితో ఫారెస్ట్, ఆ భూములు ఎవరిదని తేలిపోవడం జరిగింది. కానీ వాటికి సంబంధించిన సాగు చేసుకుంటున్న వారి పేర్లు మాత్రం నేటికీ నమోదు కాలేదు. రైతులు ఆన్లైన్లో పెట్టిన దరఖాస్తులను ఉదేశ్య పూర్వకంగా రిజెక్ట్ కొట్టిన దానికి వ్యతిరేకంగా కోహీర్ తహసీల్దార్, ఆర్.ఐ లను సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. దీంతో కలెక్టర్ విచారణకు ఆదేశించారు. విచారణ జరిగడంతో మిగతా రైతుల సమస్యలను పరిష్కరించడానికి అధికారుల్లో కదలిక వచ్చింది. సమస్య తొందరలోనే పరిష్కారం అవుతుంది.

మొగుడంపల్లి మండలం :

గుడుపల్లి గ్రామంలో అనేక సంవత్సరాల నుంచి పట్టా పాస్ పుస్తకాలు, హక్కు పత్రాలు ఉన్నా ఫారెస్ట్ భూముల అనే పేరుతోటి నిరాకరించిన దానికి వ్యతిరేకంగా పోరాటం చేయడం మూలంగా గ్రామస్తులందరికీ పాస్ బుక్స్ వచ్చాయి.

ఐక్య ఉద్యమాలతోనే విజయాలు సాధించగలుగుతున్నాం

సీపీఐ(ఎం) డివిజన్ కార్యదర్శి బి .రామచందర్

ఐక్య ఉద్యమాలతోనే విజయాలు సాధించగలుగుతున్నామని సీపీఐ(ఎం) డివిజన్ కార్యదర్శి బి .రామచందర్ అన్నారు. జహీరాబాద్ నియోజకవర్గంలో చిన్న సన్న కారు రైతులు ఎక్కువగా ఉన్నందున ఇక్కడి భూములను కాజేసేందుకు నాటి పాలకులు రకరకాల కుట్రలు చేశారన్నారు. కోహీర్ మండలంలోని పలు చెరువులో చెక్ డాములకు సంబంధించిన భూములు మొగుడంపల్లి, జహీరాబాద్ మండలాల్లోని భూములను సైతం నాయకులు కాజేశారన్న ఆరోపణలు ముమ్మరంగా ఉన్నాయన్నారు అలాంటి వాటికి సంబంధించి వివిధ రకాల ఉద్యమాలు నిర్వహిస్తూనే మరోవైపు కోర్టులను ఆశ్రయించడం జరిగిందన్నారు. తమ పార్టీ, సంఘం ఆధ్వర్యంలో ఈ స్థాయి ఉద్యమాలు నిర్వహిస్తూ విజయాలు సాధిస్తున్నామంటే అన్ని సంఘాల ఐక్యమత్యం, ప్రజల మద్దతు తమకు ఉండడమేనన్నారు.

సమస్యలను ఛాలెంజ్‌గా తీసుకొని ఉద్యమించాం

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జయరాజ్



నవతెలంగాణ-జహీరాబాద్

జిల్లాలో ధరణి సమస్యలతో చిన్న సన్నకారు రైతులు రకరకాల ఇబ్బందులకు గురై బాధపడుతున్న తరుణంలో సీపీఐ(ఎం) అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో సమస్యలను ఛాలెంజ్‌గా తీసుకొని ఉద్యమించామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జయరాజ్ తెలిపారు. బాధితులకు అండగా ఉండి వివిధ రకాల ఉద్యమాలు నిర్వహించి విజయాలు సాధించినట్లు తెలిపారు. జిల్లాలోని కొండాపూర్, సదాశివపేట, కంది, ఆందోల్, జహీరాబాద్ నియోజకవర్గాలలో ధరణి కారణంగా ఎంతోమంది నిరుపేద అసైన్ రైతులకు పట్టా పాస్‌బుక్‌లు పొందక అనేక ఇబ్బందులకు గురయ్యారన్నారు. పట్టా పాస్ బుక్కులు రానందున రైతులకు రైతుబంధు, రైతు బీమా లాంటి పథకాలు వర్తించకపోవడంతో వారు ఎర్రజెండా అండతో ఉద్యమాలు నిర్వహించి చివరికి పాసుపుస్తకాలు పొందగలిగినారన్నారు. 2005 సంవత్సరంలో నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఇచ్చిన పట్టాలకు సైతం ధరణిలో రికార్డు చేయకపోవడంతో ప్రధాని ఇచ్చిన పట్టా పాస్ బుక్కులతో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేసి ఆ రైతులకు నూతన పట్టా సర్టిఫికెట్లతో పాటు పొజిషన్ కూడా చూపించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం ధరణి పేరుమీద నిరుపేదలకు ఇచ్చిన అసైన్డ్‌తో పాటు వివిధ రకాల ప్రభుత్వ పేర్లతో భూములను మిగులు భూములుగా చూపించి అట్టి భూములను విక్రయించాలన్న ఆలోచనతో ఎంతోమంది రైతులను నట్టేట ముంచేందుకు కుట్ర జరిగిందన్నారు. ప్రభుత్వ కుట్రలు తిప్పి కొట్టేందుకు తహసిల్దార్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ఆందోళన చేస్తూ కోర్టులకు మెట్లు ఎక్కి న్యాయ పోరాటాలు చేసి విజయాలను సాధించగలిగామన్నారు. జిల్లాలోని మాదాపూర్ ముంజనపల్లి గ్రామాల నుంచి కలెక్టర్ కార్యాలయాల వరకు పాదయాత్రలు సైతం నిర్వహించి సమస్యలను పరిష్కరించాము.

గురుకులాల భవనాలకు అద్దెలు చెల్లించని వారు... ట్వీట్లు చేస్తున్నారు

- మీ హయంలో సర్పంచ్ లు ఆత్మహత్యలు చేసుకున్న పరిస్థితి
- విద్యార్థులకు నష్టం జరిగితే చట్టం తన పని తాను చేస్తుంది
- రైతులను రుణ విముక్తులను చేయడమే తమ లక్ష్యం
- లింగమూర్తి మంచి వ్యక్తి
- రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



నవ తెలంగాణ-సిద్దిపేట

గత 30-40 నెలలుగా అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకుల పాఠశాలలకు అద్దెలు చెల్లించని వారు సైతం ట్వీట్లు చేస్తున్నారని రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఎద్దేవా చేశారు. విద్యార్థులకు, విద్యాసంస్థలకు స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించలేని గత ప్రభుత్వం, తమను ఇబ్బందులు పెట్టే కార్యక్రమాలు చేపట్టడానికి ప్రయత్నాలు చేస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. సిద్దిపేట జిల్లా గ్రంథాలయ ఛైర్మన్‌గా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టిపిసిసి కార్యవర్గ సభ్యులు కేడం లింగమూర్తి పదవీ బాధ్యతల స్వీకరణ సందర్భంగా మంత్రి పాల్గొని మాట్లాడారు. గురుకులాల్లో హాస్టల్‌లకు తాళాలు వేస్తున్నారనీ, రూ.100 కోట్ల అద్దె బకాయిలు చెల్లించామని, ఫీజు రీయింబర్స్మెంట్ వందల కోట్ల బకాయిలు పెట్టారు ప్రతిదీ చెల్లిస్తామని, విద్యా బోధన కోసం ఫీజు రీయింబర్స్మెంట్ పేరుతో కాలేజీలు మూసి వేస్తే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టే కార్యక్రమాలు చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. బకాయిలు చెల్లించే బాధ్యత మాదనీ, క్లాస్‌లు బంద్ చేస్తే చట్టం చూస్తూ ఊరుకోదని, చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇస్తుందని, స్కూల్‌లకి ఉచిత విద్యుత్, శానిటేషన్ సిబ్బంది నియామకం, డ్రింకింగ్ వాటర్ సౌకర్యం కల్పించామన్నారు. ఉపాధ్యాయ నియామకాలు చేపట్టామని, డీఎస్సీ పూర్తి చేశామని, 5 వేల కోట్లతో 29 స్కూల్ లకి ఈ సంవత్సరానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ లకు శంఖు స్థాపన చేసుకున్నామన్నారు. సిద్దిపేట జిల్లాలో కూడా దుబ్బాక సిద్దిపేట గజ్వేల్ నియోజకవర్గం రెండవ పేజీలో మూడు ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు తీసుకురావడానికి కృషి చేస్తానని, స్థలాన్ని సేకరించి పెట్టాలని నాయకులకు, అధికారులకు సూచించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కుంటుందనీ, అయినప్పటికీ ఇచ్చిన హామీలు అన్ని నెరవేరుస్తున్నామన్నారు. గ్రంథాలయంలకు ప్రభుత్వం పారదర్శకంగా పని చేయాలని, నిరుద్యోగులు ఉద్యోగాలు పొందడానికి, విషయ సంగ్రహణ చేయాలని ఎక్కడ ఇబ్బందులు లేకుండా కొత్త ఛైర్మన్ లను నియమిస్తున్నామన్నారు. లింగమూర్తి సమాజం మీద



అవగాహన ఉన్న వ్యక్తి, సిద్దిపేటకి మంచి పేరు తెచ్చేలా పని చేయాలని సూచించారు. నిరుద్యోగులకు శిక్షణలు ఇప్పించాలని సూచించారు. ప్రజల కోరిక ఎలా ఉంటే అదేవిధంగా ప్రభుత్వం ఆయా ప్రాంతాలను ఆయా జిల్లాలలో కలపడానికి చర్యలు చేపడుతుందన్నారు. అంతకుముందు లైబ్రరీ సెక్రెటరీ లింగమూర్తితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిసిసి అధ్యక్షులు తుంకుంట నర్సారెడ్డి ,సిద్దిపేట ,దుబ్బాక కాంగ్రెస్ ఇంచార్జి లు పూజల హరికృష్ణ , చెరుకు శ్రీనివాస్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

జాతి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో విద్యార్థుల పాత్ర ఎంతో కీలకం

యువత రాజకీయాల్లోకి రావాలి

గీతం ఛేంజ్-మేకర్స్-లో పిలుపునిచ్చిన కొల్లం ఎంపీ

ఎన్.కె.ప్రేమచంద్రన్

నవ తెలంగాణ-పటాన్ చెరు

జాతి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమని, రాజకీయాలను యువత సీరియస్ గా తీసుకోవాలని కొల్లం లోక్‌సభ సభ్యుడు, రెవల్యూషనరీ సోషలిస్టు పార్టీ కేంద్ర కార్యదర్శి ఎన్.కె. ప్రేమచంద్రన్ పిలుపునిచ్చారు. చేంజ్-మేకర్స్ పేరిట గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ నిర్వహిస్తున్న కార్యక్రమంలో గురువారం ఆయన అతిథిగా పాల్గొన్నారు. పరివర్తన కార్యక్రమాలపై దృష్టి సారించి, నాయకత్వం, భారతదేశ భవిష్యత్తుపై తనకున్న లోతైన అవగాహనను గీతం విద్యార్థులతో పంచుకున్నారు.జాతి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమని, రాజకీయ వ్యవహారాల పట్ల యువత విముఖత చూపడం సరికాదన్నారు. రాజకీయ, పార్లమెంటరీ విషయాలలో వారికి అవగాహన కల్పించడం అవశ్యమని, అటువంటి చొరవ ఫలవంతమైన ఫలితాలను ఇస్తుందని, అంతిమంగా జాతి శ్రేయస్సు కోసం పార్లమెంటరీ, రాజకీయ వ్యవస్థలను బలోపేతం చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు. చర్చల ఆధారంగా పార్లమెంటులో ప్రైవేటు సభ్యుల తీర్మానం ప్రభుత్వ విధానాన్ని ఎలా ప్రభావితం చేసిందో వివరిస్తూ, తన స్వీయ అనుభవాన్ని ప్రేమచంద్రన్ పంచుకున్నారు. రాజకీయ సంకల్పం, పట్టుదల ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, పార్టీ బలంతో సంబంధం లేకుండా ప్రభావవంతమైన మార్పును సాధించవచ్చని పేర్కొన్నారు.వార్డు సభ్యుని స్థాయి నుంచి, ఎమ్మెల్యే, మంత్రిగా, ఐదుసార్లు ఎంపీగా తన మూడు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ జీవితాన్ని ప్రతిబింబిస్తూ, ప్రేమచంద్రన్ తన విజయానికి కృషి, అంకితభావమే కారణమన్నారు. ప్రజలతో సన్నిహితంగా ఉండటం, వారి ఆకాంక్షలకు అనుగుణంగా ఉండటం తప్పనిసరని, ఇది వారి గుర్తింపు, మద్దతును సంపాదించడానికి కీలకమన్నారు. పార్లమెంటు సభ్యునిగా తన రోజువారీ కార్యకలాపాలపై మాట్లాడుతూ, పార్లమెంటరీ ప్రసంగాల కోసం సమగ్ర పరిశోధన, వాటి తయారీ ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. రాజకీయాలను సీరియస్-గా తీసుకోవాలని యువతరాన్ని ప్రోత్సహిస్తూ, అంకితభావంతో వారు గణనీయమైన ప్రభావాన్ని చూపగలరన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. పర్యావరణ సమస్యలను, ముఖ్యంగా వాయనాడ్ కొండచరియలు విరిగిపడటం, పర్యావరణం, పర్యావరణ పరిరక్షణ తక్షణ అవసరాన్ని ప్రేమచంద్రన్ నొక్కి చెప్పారు. రాజకీయ కార్యనిర్వాహకులు అభివృద్ధి పేరుతో పర్యావరణ సమతుల్యతను విస్మరించడం పట్ల ఆయన నిస్పృహ వ్యక్తం చేశారు. రాజకీయ చర్చలో పర్యావరణ సుస్థిరతకు ప్రాధాన్యత ఇవ్వాలని భవిష్యత్తు తరాలను కోరారు. కేరళలో తలెత్తిన కోకా-కోలా ప్లాంట్ వివాదంపై అడిగిన ప్రశ్నకు బదులిస్తూ, పర్యావరణ సమస్యలు పారిశ్రామిక ప్రయోజనాల కోసం తరచుగా రాజీ పడటం, ముఖ్యంగా అట్టడుగు వర్గాలను ప్రభావితం చేయడంపై ఆందోళన వ్యక్తం చేశారు. సామాజిక న్యాయాన్ని ఫణంగా పెట్టి అభివృద్ధి చేయడం తగదని, సమతుల్యత పాటించాలని హితవు పలికారు. రాజకీయాల పట్ల యువతరానికి ఉన్న భ్రమలను ప్రస్తావిస్తూ, వారు దేశానికి సేవ చేసే రంగంగా రాజకీయాలను చూడాలని ప్రేమచంద్రన్ కోరారు. ప్రస్తుత ఓటు బ్యాంకు రాజకీయాలపై ఆయన అసంతృప్తిని వ్యక్తం చేశారు. రాజకీయ సంస్కరణల ఆవశ్యకతను కూడా ఈ సందర్భంగా ప్రస్తావించారు. భారతదేశంలో కమ్యూనిజం వైఫల్యం గురించి అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ, చారిత్రక అవలోకనాన్ని ప్రేమచంద్రన్ అందించారు. ఈ ఉద్యమం భారతదేశ



ప్రత్యేక రాజకీయ, సామాజిక, భౌగోళిక సందర్భాన్ని తగినంతగా పరిగణనలోకి తీసుకోలేదన్నారు. మనదేశ చరిత్రలో (క్విట్ ఇండియా ఉద్యమం) కీలక ఘట్టాలలో ప్రధాన స్రవంతి జాతీయ రాజకీయాల నుంచి కమ్యూనిజం వేరుపడడం, దాని ప్రాభవాన్ని కోల్పోవడానికి దారితీసిందన్నారు. కృత్రిమ మేథస్సు, సమాచార సాంకేతికత పెరుగుదలతో సహా మారుతున్న ప్రపంచ దృశ్యానికి అనుగుణంగా మారడంలో కమ్యూనిజం విఫలమైందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్ని ప్రొఫెసర్ డీ.ఆర్.పీ. చంద్రశేఖర్ సమన్వయం చేయగా, గీతం అధ్యక్షుడు, విశాఖపట్నం పార్లమెంటు సభ్యుడు మతుకుమిల్లి శ్రీభరత్ వందన సమర్పణ చేశారు. గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావుతో కలిసి ఆయన అతిథిని సత్కరించారు. కేరళలోని అత్యంత నిజాయితీ గల నాయకులలో ప్రేమచంద్రన్ ఒకరని శ్రీభరత్ కొనియాడారు. ఆయన సుదీర్ఘ సేవ, రాజకీయ వర్గాలలో ఆయనకు లభిస్తున్న గౌరవాలను ఎత్తిచూపారు.విలువైన విషయాలను గీతం విద్యార్థులతో పంచుకోవడానికి సమయం ఇచ్చిన ప్రేమచంద్రన్ కు శ్రీభరత్ కృతజ్ఞతలు తెలియజేశారు.

అక్రమ గంజాయి రవాణాపై సంగారెడ్డి జిల్లా పోలీసుల ఉక్కు పాదం

నిషేదిత 40 కిలోల ఎండు గంజాయి, 50 గ్రాముల హష్ ఆయిల్ స్వాధీనం

వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

నవతెలంగాణ-సంగారెడ్డి

టాస్క్ ఫోర్స్ పోలీసుల ఆపరేషన్‌లో నిషేదిత 40 కిలోల ఎండు గంజాయి, 50 గ్రాముల హష్ ఆయిల్ స్వాధీనం చేసుకున్నమని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ తెలిపారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. నమ్మదగిన సమాచారం మేరకు గురువారం ఉదయం 10:00 గంటల సమయంలో మనూర్ ఎస్ఐ, ఎస్-ఎన్ ఏ బి సిబ్బందితో కలిసి మనూర్ మండలం, దపూర్ రోడ్డు వద్ద పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. నాగలగిద్ద వైపు నుంచి నారాయణఖేడ్ వైపు వస్తున్న ఒక స్విఫ్ట్ డిజైర్ కారు ఆపి తనిఖీ చేయగా కారు డిక్కీలో ప్లాస్టిక్ కవర్ కనిపించగా ప్లాస్టిక్ కవర్‌లో ఘాటైన వాసనతో ఆకు పచ్చ రంగులో ఉండి, ఆకు ముద్దలుగా ఉందని దానిని ఎండు గంజాయిగా గుర్తించి, తూకం వేయగా 40 కిలోలు ఉందన్నారు. కర్ణాటక రాష్ట్రం బీదర్‌కు చెందిన కారు డ్రైవర్ మల్లగొండ దొంగతనం కేసులో బీదర్ జైలులో ఉండగా, అక్కడ ఒడిస్సా రాష్ట్రానికి చెందిన రాహుల్ చక్రవర్తి అనే వారు పరిచయమై.గంజా సరఫరా చేస్తే ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చని చెప్పారు. భాల్కికి చెందిన మల్లేష్ గతంలో కూడ గంజా సరఫరా చేసి జైలుకు వెళ్లాడని, అతను కూడా ఇదే జైలులో ఉండేవాడు కొన్ని రోజుల క్రితమే జైలు నుంచి విడుదలైనాడని, అతనిని కలువాలని చెప్పగా అత్యాశతో జైలు నుంచి విడుదలైన వెంటనే మల్లేష్‌ను కలిసి ఒడిస్సా, ఛత్తీస్ ఘడ్‌ల నుంచి గంజాయి తీసుకువచ్చి, అమ్మి అధిక డబ్బులు సంపాదిస్తున్నారు. గత సెప్టెంబర్ నెలలో చిరాగ్ పల్లి పోలీసులు స్వాదీన పరుచుకున్న 40 కిలోల ఎండు గంజాయి ప్యాకెట్స్ తమవేనని, అప్పుడు పోలీసులకు దొరకకుండా తప్పించుకొని వెళ్ళిన డిజైర్ కారు తనదేనని నిందితుడు అంగీకరించాడు. కారులో ఉన్న 40 కిలోల ఎండు గంజాయిని తరలిస్తుండగా గురువారం ఉదయం 10:00 గంటల సమయంలో పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేశారు. పరారీలో ఉన్న నిందితులు: మల్లేష్ జాదవ్, దాదా పాటిల్, రాహుల్ చక్రవర్తిల కోసం పోలీసులు గాలిస్తున్నారు.

అమీన్ పూర్ హష్ ఆయిల్: భీరంగూడ వేంకటేశ్వర స్వామి గుడి వద్ద ముగ్గురు వ్యక్తులు అఖిలేష్, పేప్రేవమ్, సాయిశివలు నిషేదితహష్ ఆయిల్ (గంజాయి సంభందిత) వినియోగిస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు అమీనపూర్ ఎస్ఐ విజయ్ రావ్ తన సిబ్బందితో కలిసి అక్కడికి వెళ్ళి వారిని



అదుపులోకి తీసుకొన్నారు. జిల్లాలో ఎవరైనా గంజాయి లేదా ఇతర మాదక ద్రవ్యాలను సాగు, సరఫరా చేసిన సంగారెడ్డి జిల్లా ఎస్ఎ-న్ ఏ బి నెంబర్ 8712656777 కు సమాచారం అందించాలని, వివరాలు తెలిపిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్పీ తెలిపారు. విలేకరుల సమావేశంలో పటాన్ చెర్వు డియస్పి రవీందర్ రెడ్డి, ఎస్ఎ-న్ ఏ బి ఇన్స్పెక్టర్ రమేష్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ విజయ్ కృష్ణ అమీన్పూర్ ఇన్స్పెక్టర్ నాగరాజు, నారాయణ్ ఖేడ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సిసియస్ ఎస్ఐ శ్రీకాంత్, మనూర్ ఎస్ఐ రాజశేఖర్ సిసిఎస్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

గ్రంథాలయ సంస్థ చైర్మన్‌కు సన్మానం



నవతెలంగాణ-హత్నూర

సంగారెడ్డి జిల్లా హత్నూర మండల దౌల్తాబాద్ లో మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా నియమితులైన సుహాసిని రెడ్డిని గురువారం టీపీసీసీ మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎంఎ హకీం శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో మారుమూల ప్రాంతాలలో ఉన్న గ్రంథాలయాలలో సౌకర్యాలను కల్పిస్తామన్నారు. గ్రామీణ ప్రాంత యువతీ యువకులు పోటీ పరీక్షలకు సిద్ధపడే విధంగా వారికి అవసరమయ్యే పుస్తకాలను పెట్టి వారి అవసరాలకనుగుణంగా గ్రంథాలయాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి రాష్ట్ర కార్యదర్శి నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజు రెడ్డి, రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి, స్థానిక మాజీ సర్పంచ్ కొన్యాల వెంకటేశం, మండల మాజీ అధ్యక్షులు కిష్టయ్య, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు హరీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణ గౌడ్, రఫీ, రఘు, గౌస్, నవీన్, పాషా, ఖురేషి, తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థకు చేరిన ఇండ్ల పరిశీలన



నవతెలంగాణ-ఐడీఏ బొల్లారం

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు బొల్లారం మున్సిపాలిటీ పరిధి లోని 4, 15వ వార్డులలో పూర్తిగా తడిసిన పలు ఇండ్లు శిథిలావస్థకు చేరుకున్నాయి. ఈ మేరకు శిథిలావస్థకు చేరిన ఇండ్లను కౌన్సిలర్లు సంతోష-లక్ష్మారెడ్డి, నీహారిక-వరప్రసాద్ రెడ్డిలు లక్ష్మీనగర్లో స్వయంగా పర్యటించి పరిశీలించారు. తక్షణమే శిథిలావస్థ ఇండ్లల్లో నివసిస్తున్న వారిని ఖాళీ చేయించి వేరే చోటుకు తరలించి,. శిథిలావస్థకు చేరిన ఇండ్లను సీజ్ చేయాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. పొంచి ఉన్న ప్రమాదాన్ని తక్షణమే నివారించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది, స్థానికులు సతీష్, భాస్కర్, రాకేష్, సురేష్, రమేష్, కాలనీవాసులు పాల్గొన్నారు.

అందరితో చర్చించి ఇందిరమ్మ కమిటీలు వేయాలి

- సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



నవతెలంగాణ-సంగారెడ్డి

ఇందిరమ్మ కమిటీల ఏర్పాటులో మార్గదర్శకాలు తప్పనిసరిగా పాటించాలని ,అన్ని వర్గాల ప్రజలతో చర్చించి ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కోరారు. ఈ మేరకు జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్‌కు సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చింత ప్రభాకర్ మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటీ ఏర్పాటులో మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలని కోరారు. ఇందిరమ్మ కమిటీ ఏర్పాటు లో మార్గదర్శకాలు పాటించడం లేదని తమ దృష్టికి వచ్చాయని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్‌కు వివరించారు. మార్గదర్శకాలు ఖచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులకు సూచించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి ,విజేందర్ రెడ్డి , ఆర్ వెంకటేశ్వర్లు , జీవి శ్రీనివాస్ , గుండు సత్యనారాయణ ,తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటక ఆర్టీసీ బస్సులు అతివేగం తగ్గించాలి



నవతెలంగాణ-న్యాల్‌కల్

ఇటీవలే రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి చెందిన విషయం అందరికీ తెలిసిందే. శాంతియుత కార్యక్రమంలో భాగంగా గురువారం జహీరాబాద్- బీదర్ రోడ్డు గంగ్వార్ చౌరస్తాలో కర్ణాటక ఆర్టీసీ బస్సులు ఆపి డ్రైవర్లు కండక్టర్లకు సీఐ, స్థానికులతో కలిసి పూలు ఇచ్చి శాలువాతో సన్మానించారు. జహీరాబాద్ రూరల్ సీఐ జక్కుల హనుమంతు, స్థానికులు రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు కర్ణాటక ఆర్టీసీ డ్రైవర్లకు అవగాహన కల్పించారు. రోడ్డుపై నిబంధనలు పాటించాలని సూచించారు. ఆర్టీసీ బస్సుల డ్రైవర్లు అతివేగాన్ని తగ్గించాలని, సూచించారు. రోడ్డు ప్రమాదాలకు డ్రైవర్లు సహకరించుకోవాలన్నారు కోరారు. శాంతియుత కార్యక్రమంలో సీఐ హనుమంతు, పంచాయతీ సెక్రెటరీ వివేక్ , స్థానిక నాయకులు గంగ్వార్ శ్రీనివాస్ , బలవంత్ రెడ్డి , మల్లప్ప పాటిల్ , రంజిత్ , వినోద్ , పలువురు డ్రైవర్లు స్థానిక ప్రజలు తదితరులున్నారు.

పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో నూతన ఉపాధ్యాయులకు సన్మానం



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

డీఎస్సీ 2024లో ఎంపికై మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో విధులలో చేరిన నూతన ఉపాధ్యాయులకు పీఆర్‌టీయూ నాయకులు సన్మానించారు. పీఆర్‌టీయూ మండల అధ్యక్షులు ఎస్ రమేష్, ప్రధాన కార్యదర్శి నాగనాథ్‌ల ఆధ్వర్యంలో గురువారం నాగల్గిద్ద మండల కేంద్రంలో 29 మంది ఉపాధ్యాయులకు శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పిఆర్టియు మండల అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గణపతి పిఆర్టియు నాయకులు విజయేందర్ రెడ్డి, శివరావు, బసవరాజ్, బాపు శెట్టి, సూర్యకాంత్, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

హిందూ దేవాలయాలకు రక్షణ కరువు



నవతెలంగాణ-సదాశివపేట

గుర్తు తెలియని దుండగులు పలుచోట్ల హిందూ దేవాలయాలను ధ్వంసం చేస్తున్నారు. ఈ ఘటన హిందూ బంధువులు అందరూ కూడా జీర్ణించుకోలేకపోతున్నారని జంగమ అర్చక పురోహితులు మహేష్ స్వామి ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఒక వారం రోజుల్లో మూడు ఘటనలు జరగడం అమానుషమన్నారు. హైదరాబాదు ముత్యాలమ్మ దేవాలయం అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేయడం అది మరవకముందే సదాశివపేట పట్టణం శ్రీ మాణిక్ ప్రభు మందిర్ ముందుగల ఆంజనేయ స్వామి దేవాలయంలో గణపతి విగ్రహం, ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ధ్వంసం చేయడం అది జరిగిన మరుసటిరోజే సదాశివపేట మండలం కంబాలపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి సంబంధించిన ముఖద్వారం వద్ద ఏనుగు విగ్రహాన్ని ధ్వంసం చేయడం చాలా దారుణమమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి హిందూ దేవాలయాలపైన జరుగుతున్న ఈ దుశ్చర్యలకు అడ్డు కట్టవేయాలని, ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్న దుండగులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఉపాధి హామీ పనులపై సమీక్ష



నవతెలంగాణ-సిర్గాపూర్

ఉపాధి హామీ పనులను సమీక్షించేందుకు గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కార్యదర్శులు, క్షేత్ర స్థాయి నాయకులు పాల్గొన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో చేపట్టాల్సిన పనుల గురించి చర్చించారు. షెడ్యూల్ ప్రకారము గుర్తించిన పనులు చేసేందుకు సమీక్ష సమావేశం నిర్వహించారు.

కంటి ఆపరేషన్ చికిత్సకు తరలింపు



నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం మండల పరిధిలోని పారిశ్రామిక ప్రాంతమైన ఖాజీపల్లి, జీఎంఆర్ కాలనీల నుంచి గురువారం కంటి వైద్యం ఆపరేషన్లకు సంబంధించి పలువురు ఆర్ వి ఎం ఆసుపత్రికి తరలి వెళ్లారు. ఆర్కే ఫౌండేషన్ నేతృత్వంలో ఆర్విఎం ఆసుపత్రి సహకారంతో స్థానికంగా నిర్వహించిన వైద్య శిబిరాలలో కంటి వైద్యానికి సంబంధించిన పరీక్షలు నిర్వహించిన వారికి ఆర్‌విఎం ఆసుపత్రికి తగిన ఏర్పాట్లు చేసి పంపించినట్లు ఆర్కె ఫౌండేషన్ చైర్మన్, అడ్వకేట్ దండే రమాకాంత్ తెలిపారు. ఆర్కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైద్య శిరాలను జిన్నారం మండల వ్యాప్తంగా త్వరలో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

కేజీబీవీ పాఠశాల కొరకు స్థల పరిశీలన



నవతెలంగాణ-చౌటకూర్

కేజీబీవీ పాఠశాల కొరకు చౌటకుర్ మండల కేంద్రంలోని గ్రామ శివారులో గల రెండు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని ఆందోల్ ఆర్డీవో పాండు పరిశీలించారు. ఆర్‌డిఓ మాట్లాడుతూ త్వరగా స్థలాన్ని సేకరించి పనులు ప్రారంభించాలని అధికారులకు తెలిపారు. ఆయనతోపాటు చౌటకుర్ మండల తహశీల్దార్ ఈశ్వరరాణి, పుల్కల్ మండల్ డిప్యూటీ తహశీల్దార్ కిరణ్ కుమార్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఎంపీ ఆఫీస్ ఏర్పాటు



నవతెలంగాణ-న్యాల్ కల్

స్థానిక ప్రజలకు పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఎంపీ ఆఫీస్ ఏర్పాటు చేశారు. జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ ఆఫీస్ ఏర్పాటు చేసి ప్రారంభించారు. గురువారం జహిరాబాద్ సమీపంలో పివిఆర్ ఫంక్షన్ హాల్ పక్కన ఎంపీ ఆఫీసును ప్రారంభోత్సవ కార్యక్రమంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ సురేష్ షెట్కర్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో సందడిగా ఆఫీస్ కనిపించింది. న్యాల్ కల్ మండలంలోని పలువురు నాయకులు కార్యకర్తలు ఎంపీని కలిశారు. వారు కార్యకర్తలను ఆప్యాయతగా పలకరించారు. ఈ కార్యక్రమంలో న్యాల్ కల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తరలివచ్చారు. వారిలో హద్నూర్ మాతంశెట్టి మధు , కిరణ్ కుమార్ గౌడ్, వినోద్, వెంకట్, వెంకట్ రెడ్డి, పలు గ్రామాల పాల్గొన్నారు.

రైతులకు రుణ విముక్తి జరిగేనా?

- రూ.2 లక్షల పైన రుణమాఫి పై స్పష్టత కరువు
- సందిగ్ధంలో పడ్డా అన్నదాతలు
- అధికారుల చుట్టూ రైతుల ప్రదక్షిణలు



నవతెలంగాణ-ఝరాసంగం

రెండు లక్షల వరకు అరకొరగా రుణమాఫీ చేసిన ప్రభుత్వం రూ.2 లక్షలకు పైగా రుణం పొందిన రైతుల పరిస్థితి ఏంటనే దానిపై స్పష్టత ఇవ్వడం లేదు. ఇలాంటి రైతుల రుణమాఫీ ఎప్పటి నుంచి.. ఏ విధంగా చేస్తారనే అంశంపై స్పష్టత కొరవడింది. దీంతో 2 లక్షల వరకే మమా అనిపించేసి ఆపై రుణరైతులకు మొండి చేయి చూపిస్తుందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనికి తోడు ఇప్పటికే రుణమాఫీ మొత్తం పూర్తి చేసినట్టుగా ప్రభుత్వం ప్రకటించడంతో రైతుల్లో ఆందోళన మరింత ఎక్కువై అధికారుల వద్దకు పరుగులు తీస్తున్నారు. అధికారులు ఏ విషయం చెప్పలేక చేతులెత్తుస్తున్నారు.దీంతో 2 లక్షలకు పైన రుణం తీసుకున్న రైతుల్లో..ఇటు లక్షలోపు మాఫీ కానటువంటి రైతులల్లో తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. గ్రామాలలో అర్హత కలిగి రేషన్ కార్డు లేని 2 లక్షల లోపు రుణమాఫీ కానీ రైతులను సర్వే చేపట్టారు. రైతుల నుంచి పూర్తి వివరాలను సేకరించి రుణమాఫీ యాప్‌లో నమోదు చేసినట్టు సమాచారం. మండల వ్యాప్తంగా 531 మంది రైతు కుటుంబాల వివరాలను నిర్ధారణ చేయవలసి ఉన్నట్లు వ్యవసాధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఈ సర్వే పూర్తయి నెలరోజులు గడుస్తున్నా ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు ఎలాంటి స్పష్టత లేకపోవడంతో రైతులు నిరాశ చెందుతున్నారు.

రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత..

రూ.2 లక్షల వరకు పంట రుణాలను అందరికీ ఒకేసారి మాఫీ చేస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం ఆ తరువాత వాటిని మూడు దఫాలుగా మాఫీ చేస్తామంటూ మాటమార్చారు. మొదటి విడత రుణమాఫీ జూలై 18న, రెండో విడత జూలై 30న, మూడో విడత ఆగస్టు 15న చేపట్టారు. మొదటి విడతలోనే మండలంలో చాలా మంది రైతుల పేర్లు గల్లంతయ్యాయి. దీంతో రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. అయితే మొదటి జాబితాలో మాఫీ కాని వారికి రెండో విడతలో అవుతుందని, అప్పటివరకు ఓపిక పట్టాలంటూ అధికారులు సర్దిచెప్పడంతో రైతులు కాస్త శాంతించారు. రెండో విడతలో కూడా తమ పేర్లు కనిపించకపోవడంతో ఫిర్యాదు చేసే రైతుల సంఖ్య పెరిగింది. దీంతో మూడో విడత వరకు ఓపిక పట్టాలని అధికారులు సూచించడంతో రైతులందరూ ఇప్పటివరకు ఎదురు చూశారు. మొదటి రెండు విడతల్లో రుణమాఫీ జరగలేదని స్పష్టంగా రైతులకు తెలిసినా.. చాలామంది ఆ విషయాన్ని ఎవరికి చెప్పుకోవాలో..ఎవరితో పంచుకోవాలో తెలియని పరిస్థితి. ఈ రోజు కాకపోతే రేపైనా మాఫీ అవుతుందన్న కోణంలో ఆలోచించి కోపాన్ని దిగమింగుకున్నారు. మూడో విడతలోనూ తమ పేర్లు లేకపోవడంతో రైతుల్లో ఆగ్రహం వెల్లువెత్తుతోంది.

అర్హుల జాబితాలో కోతలు..

రుణమాఫీ ప్రక్రియను గతంలో రెండుసార్లు బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వహించింది. ఏనాడూ ఇటువంటి ఫిర్యాదులు రాలేదనీ కొందరు... ముందుగానే అర్హులను గుర్తించి, అమలు చేసిందనీ మరికొందరు రైతులు చర్చించుకుంటున్న మాటలివి. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అర్హుల జాబితాలో కోతలు పెట్టడమే లక్ష్యంగా వ్యవహరించిందనీ రైతులు మండిపడుతున్నారు. అసలు రుణమాఫీ అర్హుల జాబితాలను ఎక్కడి నుంచి తీసుకున్నారన్న విషయంపై ఇప్పటికీ స్పష్టత లేదు. ఇప్పుడు కూడా రుణమాఫీ కాని రైతులను అధికారుల చుట్టూ తిప్పుకుండా గ్రామస్థాయిలో రుణమాఫీ కానివారితో ఒక మీటింగ్ పెట్టి కారణాలు తెలుసుకొని అక్కడికక్కడే వివరాలను అప్‌లోడ్ చేస్తే సరిపోతుందన్న సూచనల మేరకు అధికారులు గ్రామాల బాట పట్టారు. ఆయా బ్యాంకులు, సహకార సంఘాలు రుణమాఫీ కాని రైతుల జాబితాలను తయారు చేసి పెట్టాయి. వాటి నుంచి నేరుగా డాటా తీసుకొని.. ప్రభుత్వం సదరు రైతులకు నేరుగా సమాచారం ఇచ్చి అవసరమైన పత్రాలను తెప్పించి, రుణమాఫీ చేయొచ్చు. కానీ, ఇటువంటి మార్గాలను ప్రభుత్వం అనుసరించకపోవడం పలు విమర్శలకు తావిస్తున్నది.

ఎప్పటి వరకు చెల్లించాలనే అంశంలో స్పష్టత కరువు..

ప్రభుత్వం రూ. 2 లక్షలకు పైగా రుణమాఫీకి సంబంధించి ఎలాంటి విధివిధానాలు ప్రకటించలేదు. ఈ రైతులకు సంబంధించి ఉత్తర్వుల్లో ఒకే ఒక్క అంశాన్ని మాత్రమే ప్రస్తావించింది. రూ.2 లక్షలకు పైగా రుణం ఉన్న కుటుంబం ముందుగా 2 లక్షలకు పైగా ఎంత రుణం ఉన్నదో ఆ మొత్తాన్ని బ్యాంకులో జమచేస్తే ప్రభుత్వం రూ. 2 లక్షలు జమ చేస్తుందని పేర్కొన్నది. ఈ నేపథ్యంలో 2 లక్షలకు పైగా ఉన్న రుణాన్ని ఎలా చెల్లించాలి? రుణాన్ని ఎప్పటి వరకు చెల్లించాలనే అంశంలో ఇప్పటి వరకు స్పష్టత ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ నిర్లక్ష్యం చూస్తుంటే ఎగవేత ప్లాన్‌లో ఉందా అనే అనుమానాలు రైతుల్లో వ్యక్తమవుతున్నాయి. మూడో విడత రుణమాఫీ జరిగి నెలరోజులు గడిచిపోయిన నేటికీ ఈ అంశంపై ప్రభుత్వం విధి విధానాలు విడుదల చేయకపోవడంపై రైతులు అయోమయానికి గురవుతున్నారు.

ప్రైవేటు వ్యాపారుల వద్దకు రైతుల పరుగులు

రూ. 2 లక్షలు రుణం ముందుగా చెల్లించాలనే నిబంధనపై రైతులు, రైతు సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఈ నిబంధన పెట్టాల్సిన అవసరం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం ఎంత రుణమాఫీ చేయదల్చుకుందో ఆ మొత్తం చేయకుండా రైతులతో మెలిక పెట్టడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. మిగిలిన మొత్తాన్ని రైతుల బాధ్యతకు వదిలేయాలి గానీ ఇప్పుడే చెల్లించాలంటూ రైతులను అధికారులు కోరడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నిబంధనతో రైతులు మళ్లీ అప్పుల కోసం ప్రైవేటు వ్యాపారుల వద్దకు పరుగులు తీస్తున్నారని తెలిపారు. ఒక్కొక్కరు రూ. 3-5 అంతకు మించి వడ్డీతో అప్పులు తీసుకొస్తున్నారని తెలిపారు. రైతులు అంత చేస్తున్నా ప్రభుత్వం నుంచి 2 లక్షలకు పైగా రుణమాఫీ ఎప్పుడు చేస్తారో అధికారులకు ఇప్పటికీ స్పష్టత లేకపోవడం గమనార్హం.



ఇంటి పేరు లేదని మాఫి కాలే..

నారాయణ, యువ రైతు కంబలపల్లి

డిస్టిక్ కో- ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ లో రెండు లక్షల పంట రుణం ఉంది. నాకు రుణమాఫీ కాలేదని వ్యవసాయ అధికారులను అడిగితే బ్యాంక్ అకౌంట్‌లో ఇంటి పేరు లేనందున రుణమాఫీ కాలేదని చెప్పారు. ఇలాంటి చిన్న చిన్న సాకులను ముడిపెట్టి రుణమాఫీ చేయకపోవడం సమంజసం కాదు. ప్రభుత్వం రెండు లక్షలు, ఆపైన ఉన్నటువంటి రుణాలకు వెంటనే మార్గదర్శకాలు విడుదల చేసి రుణమాఫీ చేయాలి.



రెండు రుణ ఖాతాలు ఉన్నాయని మాఫీ కాలేదు

మా భార్య పేరు పై రూ.80 వేయిల లోన్ ఉంటే దానిని రుణమాఫీ ప్రక్రియ ప్రారంభం కాకముందే బ్యాంకులో క్లియర్ చేశాము. నా పేరుపై 2021 సంవత్సరంలో రూ. 1.60 వేల లోన్ తీసుకున్నాను. రుణమాఫీ కాలేదని వ్యవసాయ అధికారులను అడిగితే రెండు రుణ ఖాతాలు ఉన్నాయని మాఫీ కాలేదని చెప్తున్నారు. ప్రస్తుతం వీటికి వడ్డీ రూ.23,996 అయింది. మాఫీ అవుతుందని ఇప్పటివరకు ఆగాము. బ్యాంకు వాళ్ళు మాత్రం వడ్డీ వేస్తూనే ఉన్నారు.

బి. సంగన్న,ఝరాసంగం

విద్యాభివృద్ధి కోసం సేవోద్గం ఫౌండేషన్ కృషి ప్రశంసనీయం

- ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

సమాజాభివృద్ధి విద్యాభివృద్ధితోనే సాధ్యమని అందుకోసం స్వచ్ఛంద సంస్థలు నారాయణఖేడ్ ప్రాంతంలో తమ సహకారం అందించడం అభినందనీయమని ఎమ్మెల్యే పట్లోల సంజీవరెడ్డి అన్నారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులందరికీ సేవోద్గం ఫౌండేషన్ జయశ్రీ, చంద్రశేఖర్ ఆచార్య కార్తిక్ సహకారంతో నాలుగు లక్షల విలువగల స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మన ఖేడ్ విద్యాభివృద్ధి కోసం ఇటీవల ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ పాఠశాల శంకుస్థాపన చేశామని, త్వరలోనే ఐటిఐని కూడా ఏర్పాటు చేస్తామన్నారు. ఇటీవలే బ్రెస్ట్ చైల్డ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంప్యూటర్ శిక్షణను ప్రారంభించామని, త్వరలోనే మండల కేంద్రాల పాఠశాలలకు విస్తరించేలా కృషి చేస్తానన్నారు. విద్యాభివృద్ధిలో ఆయా పాఠశాలలో గురుకులాలల్లో వస్తున్న సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకున్నామన్నారు. మరిన్ని స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి విద్యాభివృద్ధి కోసం కృషి చేయాలని ఆయన కోరారు. సేవోద్గం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కల్హేర్ అనాధ అమ్మాయికి ఇల్లు కట్టించడం కరోనా సమయంలో ఇతర సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పట్లోళ్ల సుధాకర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు మన్మధ కిషోర్, సేవోద్గం బాధ్యులు చంద్రశేఖర్ ఆచార్య, లైన్స్ క్లబ్ అధ్యక్షులు వెంకట్రావు, సభ్యులు జైపాల్ రెడ్డి,రాజ్ కుమార్, మల్లేశం, హమీద్,, బంజారా నాయకులు క్రర రమేష్ చౌహన్, ఉపాధ్యాయులు రాజయ్య, రాజశేఖర్, గురునాద్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణకల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలి

- తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంజా గౌడ్



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

హైదరాబాద్ బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అక్టోబర్ 18న నిర్వహించే తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంజా గౌడ్ కోరారు. గురువారం ఖేడ్ డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన గౌడ సంఘ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం పదేండ్ల ప్రయాణం పేరుతో రాష్ట్ర సదస్సును నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వాలు మారినా కల్లు గీత కార్మికుల సమస్యలు మాత్రం పరిష్కరించ లేకపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కల్లు గీత కార్మికుల సంక్షేమానికి అధిక నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. వృత్తి రక్షణ కోసం. గీత కార్మికుల యువత ఉపాధి అవకాశాలు మెరుగు పర్చాలని, గీత కార్మికులందరికీ మోటర్ బైక్ లు ఇవ్వాలన్నారు. 18 డిమాండ్లతో రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామని ఈ సదస్సుకు జిల్లా నుంచి అధిక సంఖ్యలో గీత కార్మికులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పుల్కల్ మండల్ అధ్యక్షులు మల్లేషం గౌడ్, ఖేడ్ డివిజన్ నాయకులు ప్రభాకర్ గౌడ్, నరసింహ గౌడ్, సురేష్ గౌడ్, శివ కుమార్ గౌడ్, ఆదిత్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి సహకరించాలి

- భేల్ ఉన్నతాధికారులను కోరిన ఎమ్మెల్యే జిఎంఆర్



నవతెలంగాణ-రామచంద్రాపురం

ప్రజల సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనుల విషయంలో సంపూర్ణ సహకారం అందించాలని భేల్ పరిశ్రమ ఉన్నతాధికారులను పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గురువారం భేల్ పరిశ్రమ ఈడి భరణిధర్ రాజాతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశమయ్యారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజా సమస్యల పరిష్కారంలో భేల్ ఎస్టేట్ అధికారులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారని ఈడి దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా.. మున్సిపల్ పరిధిలోని ఎంఐజి విద్యుత్ నగర్ పరిధిలో అంతర్గత మురుగునీటి కాలువ నిర్మాణ పనులకు, విద్యుత్ నగర్ ముఖ ద్వారం నుంచి అన్నమయ్య కాలనీ మీదుగా బి మ్యాక్ వరకు గల రహదారిని మూసివేశారని దానిని వెంటనే ప్రారంభించాలని, అంతర్గత రహదారుల మరమ్మత్తు పనులకు అనుమతించాలని కోరారు. ఎస్టేట్ అధికారుల అభ్యంతరాల మూలంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడంతోపాటు.. అభివృద్ధికి నోచుకోవడం లేదని తెలిపారు. అందుకు సానుకూలంగా స్పందించిన భేల్ ఈడి.. త్వరలోనే సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో తెల్లాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు మల్లేపల్లి సోమిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి రైతులకు సూచించారు. జాతీయ పశువ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా 5వ విడత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేసే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, జిల్లా స్పెషల్ జడ్జి (ఎస్సీ,ఎస్టీ,పీఓఏ) సునీత రవీందర్ రెడ్డిలు సంగారెడ్డిలోని వైకుంటపురం గోశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గాలి కుంటు వ్యాధి ద్వారా రైతులు తీవ్రంగా నష్టపోతారని, రైతులు ఈ వ్యాధి సోకకుండా తమ పశువులకు తప్పనిసరిగా గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించుకోవాలని తెలిపారు. పశువైద్య సిబ్బంది అన్ని గ్రామాలలో ముందస్తు సమాచారంతో వెళ్లి టీకాలు వేసి భారత్ పశుదాన్ యాప్ లో వివరాలు పొందుపరచాలని కోరారు. జిల్లాలో తెల్లజాతి పశువులు 99188 నల్లజాతి పశువులు 113828 మొత్తం 213016 ఉన్నాయని, ఇట్టి పశువులకు ప్రతి సంవత్సరం రెండుసార్లు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. వైకుంటపురం గోశాలలో మొత్తం 145 ఆవులకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశువైద్య పశుసంవర్ధక శాఖ అధికారి డా. వసంత కుమారి, వైకుంటపురం గోశాల నిర్వాహకులు వరదాచార్యులు, జిల్లా సహాయ సంచాలకులు డా. సి. హెచ్. రవీంద్ర ప్రసాద్, జిల్లా సహాయ సంచాలకులు డా. రాజేశ్వర్, పశువైద్య సహాయ శస్త్ర చికిత్సకులు డా. యామిని, డా. అజిత్ చంద్ర ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

సోయాబీన్ విత్తన కొనుగోలు కేంద్రం ఏర్పాటు

- దళారుల వద్ద పంటను అమ్మి రైతులు మోసపోవద్దు



నవతెలంగాణ-మునిపల్లి

మండల పరిధిలోని పెద్దచెల్మెడ పీఏసీఎస్‌లో సోయాబీన్ కొనుగోలు కేంద్రాన్ని గురువారం పిఎసిఎస్ చైర్మన్ పద్మ దుర్గయ్య, రాయికోడు మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూరి సుధాకర్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని రైతులు తమ పంటను అమ్మి మద్దతు ధరను పొందాలన్నారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. దళారుల వద్ద పంటను అమ్మి రైతులు మోసపోవద్దని సూచించారు. ముఖ్యం గా సోయాబీన్ కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చే రైతులు వ్యవసాయ శాఖ అధికారుల వద్ద వివరాలను నమోదు చేసుకోవడంతో పాటు పట్టా పాస్బుక్, ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్బుక్ జిరాక్స్ లు తీసుకొని కేంద్రానికి రావాలని వారు సూచించారు. అలాగే ఎకరా నికి రూ.6 క్వింటాళ్ల చొప్పున క్వింటా ల్ కు రూ. 4,892 ప్రభుత్వం మద్ద తు ధర కల్పించిందన్నారు. అదేవిధంగా పంట తేమశాతం 12% ఉండే లా నాణ్యమైన పంట తీసుకొని కొనుగోలు కేంద్రానికి రావాలని రైతు లను వారు కోరారు. డైరెక్టర్ సంజీవరెడ్డి, పిఎసిఎస్ సెక్రటరీ శివారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ఎస్ఐని సన్మానించిన ముదిరాజ్ సంఘం నాయకులు



నవతెలంగాణ-రాయికోడ్

గురువారం స్థానిక ఎస్సై నారాయణను ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ.. గ్రామాలలో ముదిరాజ్ యువకులు ఉన్నత విద్యాభ్యాసం చేసి ఉన్నత పదవులు పొందాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయకులు సిద్ధన్న, రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి



నవతెలంగాణ-చేగుంట

ప్రతి ఉపాధ్యాయుడు ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలని తపస్సు జిల్లా ప్రధాన కార్యదర్శి చర్ల లక్ష్మణ్ పేర్కొన్నారు. చేగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటు నమోదు కార్యక్రమాన్ని తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ ఓటు నమోదు చేసుకోవాలని ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో తపస్ ఎప్పుడు ముందుందని, రాబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో తపస్ బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ మండల అధ్యక్షులు రావుల వెంకటేష్, ఉపాధ్యాయులు రాజేశ్వర్, సుధాకర్ రెడ్డి, భవాని, శ్రీవాణి రమ, రమాదేవి, ఉమామహేశ్వరి, ఉమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వాటర్ డిస్పెన్సరీ అందచేత

- ప్రజా సేవకుడు అయిత పరంజ్యోతి



నవతెలంగాణ-చేగుంట

రోగాలను నివారించడానికి డాక్టర్లు ఎంతో కృషి చేస్తారని, వారి సేవలు ప్రజలకు ఎంతో అవసరమని ప్రజా సేవకుడు అయిత పరంజ్యోతి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం వాటర్ డిస్పెన్సరీని అందజేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, సిబ్బందికి వేడి అలాగే నార్మల్, కూల్ వాటర్ వచ్చే వాటర్ డిస్పెన్సరీని అందజేయడం ఎంతో సంతోషకరమని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజేష్, ఏఎన్ఎంలు, సిబ్బంది, నాయకులు జూకంటి రాజా గౌడ్, సాకలి శంకర్, గాండ్ల శీను, కాసం శంకర్, సంద్రుగు నరసింహులు, హౌస్ల కృష్ణ, సంద్రుగు రాములు, తదితరులు పాల్గొన్నారు.

10వ వార్డులో సీసీ రోడ్డు పనుల పరిశీలన



నవతెలంగాణ-తూప్రాన్

పట్టణంలోని 10వ వార్డులో సీసీ రోడ్డు పనులను మున్సిపల్ చైర్‌పర్సన్, కమిషనర్‌లు గురువారం పరిశీలించారు. పురపాలక సంఘం పరిధిలో బ్రాహ్మణపల్లి 10వ వార్డు యందు దసరా సందర్భంగా కొత్తగా ఏర్పాటు చేసిన జెండాను, కొత్తగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను తూప్రాన్ మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ ముదిరాజ్ పరిశీలించారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్, మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయిజుద్దీన్, ఏఈ సాయిరాం రెడ్డితో కలిసి పనుల నాణ్యతను తెలుసుకున్నారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులలో నాణ్యత విషయంలో రాజీ పడవద్దని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు కౌన్సిలర్లు చింత రవీందర్ రెడ్డి, కుమ్మరి రఘుపతి, పల్లెర్ల జ్యోతి రవీందర్ గుప్తా, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ హరిహరసుత అయ్యప్ప దేవాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ హరిహర సుత అయ్యప్ప దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులకు ప్రత్యేక ఆహ్వానం పలికారు. అనంతరం అయ్యప్ప ఆలయంలో పురోహితులచే ప్రత్యేక పూజలు నిర్వహించి తదనంతరం వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్‌ను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, గురుస్వాములు చిన్న లింగు శ్రీనివాస్ గౌడ్ , బజారు రూపేష్, నాగులపల్లి సంగారెడ్డి, దేవాలయ అర్చకులు శివ, అయ్యప్ప మాలదారులు తదితరులు పాల్గొన్నారు.

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ



నవతెలంగాణ-వెల్దుర్తి

తాళం వేసి బంధువుల ఇంటికి వెళితే ఇల్లు దోచారని మండల పరిధి బస్వాపూర్ గ్రామానికి చెందిన బొడ్డు అంజయ్య గురువారం అన్నారు. మంగళవారం బంధువుల ఇంటికి వెళ్లి బుధవారం ఇంటికి తిరిగి వచ్చే సరికి తాళాలు పగలగొట్టి దొంగలు ఇల్లంతా దోపిడి చేశారని తెలిపారు. బీరువాలోని 11 గ్రాముల బంగారం, ఐదు గ్రాముల వెండి, రూ.40 వేల నగదు, దొంగలించారని గురువారం వెల్దుర్తి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని ఎస్ఐ రాజు తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకొని క్లూస్ టీంను పిలిపించి వేలిముద్రలను సేకరించామన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ వారిచే హ్యాండ్ వాష్‌పై అవగాహన



నవతెలంగాణ-వెల్దుర్తి

మాసాయిపేట మండలం పులిగుట్ట తాండ ఎంపీపీ ఎస్ పాఠశాల నందు హ్యాండ్ వాష్ అవగాహన కార్యక్రమాన్ని గురువారం జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా వాలంటీర్ పోచలు పిల్లలకు హ్యాండ్ వాష్ ఏ విధంగా చేసుకోవాలో హ్యాండ్ వాష్ ప్రాముఖ్యతపై వివరించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకర్ అన్నారు. హ్యాండ్ వాష్ చేసుకోవడానికి అవసరమైన హ్యాండ్ వాష్ లిక్విడ్ బాటిల్ పాఠశాలకు అందించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పిల్లల తల్లిదండ్రులు, జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

చెత్తాచెదారంలో అక్కన్నపేట రైల్వే స్టేషన్

- పనిచేయని మంచినీటి నల్లాలు
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు
- స్టేషన్ నిర్వహణ నిధులు ఏమవుతున్నట్టు..?



నవతెలంగాణ - రామాయపేట

టిక్కెట్టు కొనుక్కొని ప్రయాణం చేసే ప్రయాణికుల సౌకర్యం కోసం పని చేయాల్సిన రైల్వే అధికారులు, నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు.నిత్యం వందలాది ప్రయాణికులతో రద్దీగా ఉంటున్న అక్కన్నపేట రైల్వే స్టేషన్ సంబంధిత అధికారుల నిర్లక్ష్యం, నిర్వహణ లోపంతో చిత్తాచెదారంతో చిందరవందరగా తయారైంది. రామాయపేట మండల పరిదిలోని అక్కన్నపేట రైల్వే స్టేషన్ మీదుగా నిత్యం పదుల సంఖ్యలో ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మాల్గుడి రైళ్ళు తిరుగుతుంటాయి. ఉదయం 6 గంటలకే రైల్వే స్టేషన్ ప్రయాణికులతో కిక్కిరిసిపోతుంది. హైదరాబాదు నుండి నిజామాబాద్, మహారాష్ట్ర, ముంబై వరకు నిత్యం వందలాది మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు.

కంట్రోల్ రూమ్ గడప ముందే చెత్తాచెదారం..

అక్కన్నపేట రైల్వే స్టేషన్ పరిసరాల పరిశీలన కోసం నవ తెలంగాణ గురువారం ఉదయం 8 గంటలకు రైల్వే స్టేషన్ కు చేరుకుంది. స్టేషన్ మెట్లు దిగగానే చెత్త దర్శనం ఇచ్చింది. అక్కడనుండి స్టేషన్ లోపలికి వెళ్లి చూడగా, సుమారుగా 200 మంది ప్రయాణికులతో కిటాకిటలాడుతుంది. ప్రయాణికులతో పాటు ఫ్లాట్ ఫామ్ నిండా చెత్తతో పాటు, దుమ్ము రేగుతుంది. దుమ్ముతో ప్రయానికులు తీవ్ర ఇబ్బందులు పడడం కనిపించింది. వివరాలు తెలుసుకుందామని స్టేషన్ కంట్రోల్ రూమ్ వద్దకు వెళ్లగా, కంట్రోల్ రూమ్ గడప ముందే చెత్త దర్శనం ఇచ్చింది. దీన్నిబట్టి చూస్తే అర్థమవుతుంది స్టేషన్ సూపరెండెంట్ పనితీరు.

పనిచేయని మంచినీటి నల్లాలు..

ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వే స్టేషన్ లో అక్కడక్కడ మంచినీటి నల్లాలు ఏర్పాటు చేశారు. కానీ ఒక్క నల్లాలో మాత్రమే నీరు రాగా, మిగతా నల్లాలన్నీ అలంకారప్రాయంగా మిగిలిపోయాయి. దూర ప్రయాణాలు చేసే ప్రయాణికులు, రైలు బోగీలో నుండి కిందికి దిగి, ఫ్లాట్ ఫాం పైన ఉన్న మంచినీటి నల్లాలో నీరు రాక తీవ్ర అవస్థలు పడుతున్నారు. దూరంగా ఉన్న ఒకే ఒక నల్లా దగ్గరికి వెళ్లి, నీరు తెచ్చుకునేసరికి రైలు వెళ్లిపోతుందేమోననే భయంతో, నీళ్ళు తీసుకోకుండానే వెనుదిరుగుతున్నారు.

నిర్వహణ నిధులు ఏమవుతున్నట్టు..?

ప్రతి స్టేషన్ నిర్వహణ కోసం రైల్వే శాఖ నుండి నిధులు మంజూరు అవుతాయి. ఈ నిధులతో రైల్వేస్టేషన్లో పరిసరాల శుభ్రత త పాటు, ప్రయాణికులకు ఇతర సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉంటుంది. అక్కనపేట రైల్వే స్టేషన్ లో ఇన్ని సమస్యలుంటే, స్టేషన్ కు వచ్చే నిర్వహణ నిధులు ఏమవుతున్నాయని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయమై వివరణ కోసం స్టేషన్ సూపరెండెంట్ ను కలవడానికి వెళ్తే, ఆయన గురువారం విధులకు హాజరు కాలేదు. స్టేషన్ మాస్టర్ గా విధులు నిర్వహిస్తున్న సంపత్ ను వివరణ కోరగా, తాను మేడ్చల్ స్టేషన్ మాస్టర్ గా ఉన్నానని, అక్కన్నపేటలో ఉన్న స్టేషన్ మాస్టర్ కూడా లీవ్ లో ఉండడంతో, ఒకరోజు విధుల కోసం తాను వచ్చినట్లు ఆయన తెలిపారు.



రైతుగాలం పంట దళారి చేతిలో పెట్టొద్దు...

- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ-చేగుంట

రైతన్నలు కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారుల చేతిలో పెట్టి మోసపోవద్దని దుబ్బాక శాసన సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. చేగుంట మండలంలోని ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఐకెపి ఏపిఎం లక్ష్మీనరసమ్మ ఏర్పాటు చేసిన గ్రామాలు వడియారం, మక్క రాజుపేట, చందాయిపేట, ధాన్యం కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం చందాయిపేట వీర హనుమాన్ల ఆలయంలో పూజలు నిర్వహించి, దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను సన్మానం చేశారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రైతులకు ఇబ్బంది కలగకుండా చాలావరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, సకాలంలో డబ్బులు అందజేశామని, ప్రస్తుత ప్రభుత్వం రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని అన్నారు. ప్రతి రైతు ఆరుగాలం పండించిన పంట దళారుల చేతిలో పెట్టి మోసపోవద్దని, ప్రతి ధాన్యం గింజను కొనుగోలు కేంద్రాల వద్ద విక్రయించుకోవాలన్నారు. కేంద్రాల వద్ద రైతులకు మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని, వారికి ఇబ్బందులు కలగాకుండా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు. ధాన్యం అమ్ముకున్న రైతు తమ ఆధార్ కార్డు, బ్యాంకు పాస్బుక్, పట్టా పాస్‌బుక్‌తో సహా సంబంధిత అధికారులకు చూపించుకోవాలని త్వరలోనే డబ్బులు పడేలా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సిబ్బంది సీసీలు రామస్వామి, అంజియా నాయక్, మండల పార్టీ అధ్యక్షులు కోమండ్ల నారాయణరెడ్డి, సీనియర్ జిల్లా నాయకులు రంగయ్యగారి రాజిరెడ్డి, యువ నాయకులు డిష్ రాజు, తహసిల్దార్ నారాయణ, వ్యవసాయ అధికారి హరిప్రసాద్, ఆర్ ఐ నర్సింగ్ యాదవ్, మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మంచికట్ల శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ తనీషా, పట్టణ అధ్యక్షులు ఎర్ర యాదగిరి, సీనియర్ నాయకులు సుభాష్ రెడ్డి, భక్కి రమేష్, విశ్వేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

- ఓటు హక్కు నమోదు చేసుకున్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

పట్టభద్రులు, శాసనమండలి ఎన్నికకు ఓటరు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ తెలిపారు.గురువారం తహశీల్దారు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎమ్మెల్సీ ఓటు హక్కు నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం, ఉమ్మడి మెదక్- నిజామాబాద్- అదిలాబాద్- కరీంనగర్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం సంబంధించి అర్హత కలిగిన ఓటరు నమోదు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని సూచించారు. 1.11.2021 కంటే ముందు డిగ్రీ, ఏదేని తత్సమాన అర్హతలు కలిగిన పట్టభద్రులు,డిగ్రీ మెమో,ప్రొవిజనల్ సర్టిఫికెట్, ఆధార్ కార్డ్ ,ఓటర్ ఐడి ,పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, ఈమెయిల్ ఐడి, ఫోన్ నెంబర్ అవసరం ఉంటాయన్నారు.అర్హులైన పట్ట భద్రులు ఫారం 18 తమ దరఖాస్తులను సంబంధిత సర్టిఫికెట్లను జత చేస్తూ తహసిల్దార్ కార్యాలయం, రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం నందు మాన్యువల్‌గా , వెబ్ సైట్ లో ఆన్లైన్ ద్వారా నవంబర్ 6 లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు నవంబర్ 23 న డ్రాఫ్ట్ ఓటర్ జాబితా ప్రచురించాలని, డిసెంబర్ 9 లోపు డ్రాఫ్ట్ జాబితాపై అభ్యంతరాలను స్వీకరించి డిసెంబర్ 25 లోపు పరిష్కరించాలని, డిసెంబర్ 30న తుది ఓటర్ జాబితా ప్రచురించాల్సి ఉంటుందన్నారు. తహశీల్దారు కార్యాలయాల్లో ఓటరు నమోదు ఫారాలు ఉచితంగా అందచేయనున్నట్లు తెలిపారు. పూరించిన దరఖాస్తులు తహసీల్దార్ కార్యాలయాల్లో అందచేయాలని సూచించారు. నవంబర్ 6వ తేది వరకు ఓటరు నమోదుకు అవకాశం ఉన్నదని, అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు సింధు రేణుక, డిప్యూటీ తహశీల్దారు నవీన్ కుమార్, గిర్దావర్ ఆబిద్, సిబ్బంది మహేష్ చంద్ర, ఉమామహేశ్వర్ తదితరులు, పాల్గొన్నారు.

ధాన్యాన్ని దళారులకు అమ్మకండి



నవతెలంగాణ-టేక్మాల్

మండలంలో షాబాద్ తండా గ్రామంలో గురువారం ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసిల్దార్ తులసీరామ్, ఏపీఎం రామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యం దళారులకు విక్రయించకుండా కొనుగోలు కేంద్రాలకు తరలించి గిట్టుబాటు ధర పొందాలని వారు సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర (ఏ) గ్రేడ్ 2320, (బీ) గ్రేడ్ రూ.2300, లు సన్నవరి ధాన్యానికి క్వింటాలకు రూ.500 బోనస్ ప్రకటించిన నేపథ్యంలో రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ తులసిరాం రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపియం రామకృష్ణ, ఐకేపీ సిసి శ్రీనివాస్ రెడ్డి, జానా బాయ్, సిప శంకర్ నాయక్, నాయకులు సేవా లాల్ నాయక్, కీషన్ నాయక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు



నవతెలంగాణ-నార్సింగి

మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ షేక్ కరీం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం షేక్ కరీం మాట్లాడుతూ మహాకవి వాల్మీకి హిందూ ధర్మానికి అతి ముఖ్యమైన గ్రంథం రామాయణాన్ని రచించారని, దాని ద్వారా సమాజానికి విలువలను అందించారని, మానవీయ విలువలను ప్రపంచానికి అందించిన మహా జ్ఞాని వాల్మీకి అని కొనియాడారు. రామాయణ గ్రంధాన్ని రచించిన వాల్మీకి జీవిత చరిత్రను తెలుసుకొని, స్ఫూర్తిని పొందాలని ఈ సందర్భంగా తహసీల్దార్ షేక్ కరీం పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్ నవీన్ రావు, జూనియర్ అసిస్టెంట్ సరిత, రికార్డు అసిస్టెంట్ బాలయ్య, కంప్యూటర్ ఆపరేటర్ మహేష్, కార్యాలయ సిబ్బంది సాయి కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద సూచికలు లేకపోవడమే ఏడుగురు మృతికి కారణం

- మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రా గౌడ్, మాజీ ఎంపీపీ హరికృష్ణ



నవతెలంగాణ-తూప్రాన్

శివ్వంపేట మండలంలోని ఉసిరికపల్లి,వెల్దుర్తి రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్న క్రమంలో అవసరం ఉన్న చోట రోడ్డు ప్రమాద హెచ్చరికల సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతోనే జరిగిన కారు ప్రమాదంలో ఏడుగురు మృతి చెందారని జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్ తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహిస్తున్న మార్చురి వద్దకు చేరుకొని విలేకరుల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు కారు ప్రమాదంలో ఏడుగురు మృతి చెందడం చాలా బాధాకరమని, వీరంతా ఒకే కుటుంబానికి చెందడంతో తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని, ప్రభుత్వ వైఫల్యమే కారణమని విమర్శించారు. అనంతరం శివ్వంపేట మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ మాట్లాడుతూ రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్న క్రమంలో ఆర్ అండ్ బి అధికారులు, ప్రభుత్వం రోడ్డు ప్రమాద హెచ్చరికల సూచిక బోర్డులు ఏర్పాటు చేయకుండా, ఈ ప్రమాదానికి, ఏడుగురు మృతికి కారణమయ్యారని ప్రభుత్వాన్ని తప్పు పట్టారు. ఏడుగురు మృతికి కారణమైన రాష్ట్ర ప్రభుత్వం మృతుల కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరు చొప్పున 10 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శివ్వంపేట బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమణగౌడ్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కాలేజీకి సక్రమంగా రాకపోతే పరీక్షలకు అనుమతి లేదు

- ప్రిన్సిపల్ శ్రీనివాసులు



నవతెలంగాణ-వెల్దుర్తి

కళాశాలకు సక్రమంగా రాలేని విద్యార్థుల పరీక్ష ఫీజు కట్టుకోలేమని పరీక్షలకు అనుమతించబోమని రాయరావ సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల పరిధి ఆరెగూడెం, బస్వాపూర్, కుకునూరు, గ్రామాలకు సంబంధించిన విద్యార్థిని, విద్యార్థులు రోజు రానటువంటి ఇండ్ల వద్దకు వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులను కళాశాల లెక్చరర్స్‌తో కలిసి కలవడం జరిగిందన్నారు. మీ పిల్లలు కళాశాలకు సక్రమంగా రావడం లేదని ఆరా తీశారు. మీ పిల్లలు సక్రమంగా కళాశాలకు రాకపోతే పరీక్ష ఫీజు కట్టుకోవడం జరగదన్నారు. మీ పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని కళాశాలకు రోజు పంపించాలని లెక్చరర్స్ చెప్పే బోధనలను విని పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. ప్రతిరోజు చెప్పే పాఠంశాలను నేర్చుకొని ఉత్తీర్ణత సాధించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. కళాశాల తరపున అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని విద్యార్థుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని మంచి ఫలితాలు తేవడానికి ప్రత్యేక తరగతులు కూడా నిర్వహిస్తామని కళాశాల ప్రిన్సిపల్ బి.శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్స్ పాల్గొన్నారు.

రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలి

- గుంతల రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-చేగుంట

గుంతలు ఏర్పడి వాహనదారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారం రోజుల్లో రోడ్డు పనులు పూర్తి చేయాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. చేగుంట నుంచి మక్క రాజుపేట, గజ్వేల్ వెళ్లే రహదారిలో హైవే బ్రిడ్జి వద్దరోడ్డు గుంతలు ఏర్పడి వాహనాదారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గురువారం పరిశీలించారు. అనంతరం నేషనల్ హైవే ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్, ఆర్ అండ్ బి దుబ్బాక డి ఈఈ వెంకటేశం, జీఎంఆర్ ప్రాజెక్ట్ మేనేజర్ వెంకటరమణ, మెదక్ ఆర్అండ్‌బీ, డీటీ సర్దార్ సింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. వారు మాట్లాడుతూ రోడ్డుకు అడ్డంగా ఉన్న వీధి స్తంభాలను పక్కకు వేయించాలని, వర్షం పడుతున్న నీరు ఎక్కడ నిల్వ ఉండకుండా కాలువలు నిర్వహించి పక్కదారి వెళ్లేలా చూడాలని, సీసీ నిర్మాణం చేపట్టాలని, అధికారులు తక్షణ చర్యలు చేపట్టి గుంతల మయంగా మారిన రోడ్లను పునర్నిర్మించి, వాహనదారులకు ఇబ్బంది కలగకుండా చూడాలని అన్నారు. నిత్యం ఇదే దారిలో ఎన్నో వాహనాలు రద్దుగా వెళ్తాయని, బ్రిడ్జి వద్ద గుంతలు పడడంతో రాకపోకలకు అంతరాయం కలుగుతుందని, వాహనాలకు అంతరాయం కలగకుండా అధికారులు తక్షణమే స్పందించి రోడ్లు మరమ్మతులు నిర్వహించాలన్నారు. వారం రోజుల్లో రోడ్డును మళ్లీ వచ్చి చూస్తానని, పనులు పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. చేగుంట తహసిల్దార్ నారాయణ దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిని శాలువాతో సన్మానం చేసి పూల బొకేటను అందజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నారాయణ, ఆర్ ఐ నర్సింగ్ యాదవ్, మండల అధ్యక్షులు నారాయణరెడ్డి, సీనియర్ నాయకులు రంగయ్య గారి రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మంచికట్ల శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్, యువ నాయకుడు డిష్ రాజు, పిఎసిఎస్ చైర్మన్ కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ తానిష, పట్టణ అధ్యక్షులు ఎర్ర యాదగిరి, నాయకులు సుభాష్ రెడ్డి, శ్రీకాంత్, నాయకులు, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తూనికలు కొలతలు చట్టాలపై విద్యార్థులకు కార్యశాల



నవతెలంగాణ-మెదక్ టౌన్

మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో, తూనికలు, కొలతలు, చట్టం అనే అంశంపై మెదక్ జిల్లా తూనికలు కొలతలు శాఖ సహకారంతో ఒక రోజు కార్యశాల నిర్వహించారు. ఈ కార్యశాలను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. హుస్సేన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూనికలు, కొలతలు వాటికి సంబంధించిన చట్టాలపై వినియోగదారులు సమగ్రమైన అవగాహన కలిగి ఉండటం ఎంతగానో అవసరం అని, ఈ అవగాహనను కలిగి ఉండడం ద్వారా విద్యార్థులు సమాజానికి సేవ చేయడంలో ప్రముఖ పాత్ర పోషిస్తారని తెలిపారు. కార్యశాలకు ముఖ్య అతిథిగా హాజరైన మెదక్ జిల్లా తూనికలు కొలతలు శాఖ అధికారి సుధాకర్ వివిధ కొలత పరికరాలను ప్రదర్శించి, అవి ఎలా పని చేస్తాయో వివరించారు. విద్యార్థులకు కొలతల విషయంలో జరుగే మోసాలను గుర్తించడం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించి, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తూనికలు నిర్వహించినప్పుడు వినియోగదారుడిగా తమ హక్కులను ఎలా రక్షించుకోవాలో చట్టాలను వివరించారు. భౌతిక శాస్త్ర విభాగ అధ్యాపకుడు, ఐక్యూసీ కోఆర్డినేటర్ డాక్టర్ తిరుమల రెడ్డి భౌతిక శాస్త్రం అంటే కొలతల శాస్త్రం అని వివరిస్తూ విద్యార్థులు ఈ అంశంలో పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఉద్బోధిం చారు. వైస్ ప్రిన్సిపల్, భౌతిక శాస్త్ర విభాగాధిపతి సింహారెడ్డి తూనికలు కొలతల విషయంలో విద్యార్థులు తీసుకోవాల్సిన మరిన్ని జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ బి. శరత్ రెడ్డి, భౌతిక శాస్త్ర అధ్యాపకురాలు సుధారాణి, బి ఎస్సీ ఫిజికల్ సైన్స్ విద్యార్థులు, తూనికలు, కొలతలు శాఖ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు సహాయం అందిస్తాం

- నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి
- మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి



నవతెలంగాణ-తూప్రాన్

శివ్వంపేట మండలంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు పప్రభుత్వం తరపున సహాయాన్ని అందిస్తామని నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డిలు తెలిపారు. ఏడుగురి మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహిస్తున్న మార్చురీ వద్దకు చేరుకుని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఘోరమైన రోడ్డు కారు ప్రమాదంలో ఏడుగురు మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. ఇలాంటి రోడ్డు ప్రమాద సంఘటన జరగడం చాలా దురదృష్టకరమన్నారు. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వ పెద్దలతో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో, జిల్లా మంత్రులతో మాట్లాడినట్లుగా వారు తెలిపారు. మృతుల కుటుంబ సభ్యులకు సహాయ సహకారాలు అందించడానికి తమ వంతు శక్తి సామర్థ్యాల మేరకు ప్రయత్నం చేస్తామన్నారు. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం నుంచి జిల్లా మంత్రుల సహాయంతో బాధిత కుటుంబ సభ్యులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి మాట్లాడుతూ కారు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురి మృతి తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని,ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి, శివ్వంపేట పిఎసిఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కమల, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, జగన్ గౌడ్, హరిప్రసాద్, బాలేష్, కృష్ణ, పాల్గొన్నారు.

మండలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



నవతెలంగాణ-నార్సింగి

ఐకేపీ ఏపీఎం అశోక్ ఆధ్వర్యంలో మండలంలోని పెద్ద తాండా, నర్సంపల్లి, నార్సింగి గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి స్థానిక తహశీల్దార్ షేక్ కరీం, ఎంపీడీఓ ఆనంద్ లు హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు దళారుల చేతిలో మోస పోవద్దన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని, రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణా లతో రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి గిట్టుబాటు ధర పొందాలని కోరారు. నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం తేమ 17 శాతం ఉండాలని, రైతులు తమ వడ్లను ఆరబోసుకుని తేమ శాతం సరిపడేలా చూసుకోవాలన్నారు. ఏ గ్రేడ్ రకానికి రూ.2320 లు సాధారణ రకానికి రూ.2300 లు క్వింటాకు ధర నిర్ణయిం చిందని, సన్న వడ్లను ఐదు వందలు బోనస్ అదనంగా లభి స్తుందని తెలిపారు. రైతులు ధాన్యం కాంటా వేసేటప్పుడు పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ పుస్తకం తీసుకుని రావాలని, ధాన్యం తూకం వేసిన 48 గంటలలో రైతు ఖాతాలో డబ్బులు జమ చేయబడుతాయని వివరించారు. రైతులు సహకారం అందివ్వాలని విజ్ఞప్తి చేశారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా టార్పోలిన్ కవర్లు, మంచి నీరు, తూకం వేసిన ధాన్యం తరలింపుకు వాహనాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ సీసీ శంకర్, సుల్తానా, వీఓఏ మంగా, లక్ష్మి నర్సవ్వ, విశాలాక్షి పాల్గొన్నారు.

కారు ప్రమాద మృతులకు పోస్టుమార్టం పూర్తి

- కారు ప్రమాద సంఘటన సందర్శించిన మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి



నవతెలంగాణ-తూప్రాన్

మెదక్ జిల్లా తూప్రాన్ డివిజనల్ పరిధిలోని శివ్వంపేట మండలం ఉసిరిక పల్లి గ్రామ శివారులో జరిగిన ని ఉసిరిక పల్లి వెల్దుర్తి రోడ్డు మార్గంలో ప్రయాణిస్తున్న కారు అతివేగంతో ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి కాలువలో బోల్తా పడి,నీటి కాలువలో పడి ఊపిరాడక మృతి చెందిన ఏడుగురి మృతదేహాలకు తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రభుత్వ వైద్యులు డాక్టర్ అమర్ సింగ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ డాక్టర్లు గురువారం పోస్టుమార్టం నిర్వహించారు. కారు ప్రమాదంలో మరణించిన ఏడుగురి మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం తూప్రాన్ డిఎస్పి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు, కుటుంబ సభ్యుల సహకారంతో స్వగ్రామాలకు పంపించారు. పోలీసులు తెలిపిన మృతుల వివరాల ప్రకారం శివ్వంపేట మండలంలోని శంకర్ తండా, సీతారాం తండా, తాళ్లపల్లి తండాకు చెందిన 8 మంది సొంత కారులో సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం సీతారాం పల్లి గ్రామ తండాలోని బంధువుల ఇంట్లో జరిగిన శుభకార్యానికి వెళ్లి వస్తుండగా కారు ప్రమాదం చోటు చేసుకున్నది. ఈ ప్రమాదంలో డ్రైవర్ నాంసింగ్ తీవ్ర గాయాలతో, కాలు విరగడంతో హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లుగా తెలిపారు. పోస్టుమార్టం తర్వాత వివిధ వాహనాల్లో మృతదేహాలను వారి స్వగ్రామాలకు తరలించగా, అంత్యక్రియలు చేపట్టారు. కారు ప్రమాద విషయాన్నీ తెలుసుకున్న పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపాన్ని వ్యక్తం చేశారు. తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డిఎస్పి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో సిఐ రంగకృష్ణ, ఎస్ఐ శివానంద్, శివ్వంపేట ఎస్సై మహిపాల్ రెడ్డి ,మనోహరాబాద్ ఎస్సై సుభాష్ గౌడ్,పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

కిష్టంపేట, రాంసాగర్ వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి



నవతెలంగాణ-కొమురవెల్లి

కిష్టంపేట, రాంసాగర్ గ్రామాల మధ్య ఉన్న వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని కిష్టంపేట శాఖ మహాసభ మాదాసు యాదగిరి అధ్యక్షతన జరిగింది. ఈ మాసభలో ఆయన మాట్లాడుతూ కిష్టంపేట, రాంసాగర్ గ్రామాల మధ్య కిష్టంపేట గ్రామానికి చెందిన రైతుల పొలాలు వాగు అవతల ఉండడం వల్ల వాగు వచ్చినప్పుడు, చేర్యాల, కొమురవెల్లి గ్రామాల మీదుగా వెళ్లవలసి వస్తుందని, రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, వాగుపై వెంటనే బ్రిడ్జి నిర్మాణం చేయాలన్నారు. గ్రామంలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా వుందని వెంటనే బస్టాండ్ నుంచి డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని గ్రామంలో అన్ని వార్డులలో సీసీ రోడ్లు పోయాలన్నారు. అర్హులైన వారందరికీ పెన్షన్, రేషన్ కార్డులు, ఇండ్లు ఇవ్వాలని, డిమాండ్ చేశారు. అనంతరం కిష్టంపేట ఆ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శిగా ఎలికట్టే కనుకయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి, తాడూరి రవీందర్, పేర్ల రాములు, రాజు, పోశయ్య ఐలయ్య తదితరులు పాల్గొన్నారు

వార్డుల విభజన సరిగ్గా జరగలేదు

- కమిషనర్‌కు స్థానికుల వినతి



నవతెలంగాణ-గజ్వేల్


గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని గతంలో 8వ వార్డులో ఉన్న మమ్మల్ని 16, 17 వార్డుల్లో కలిపి ఆగమాగం చేసినారు. దాంతో మేము ఐదేళ్లుగా ఇబ్బందులకు గురవుతు న్నామని మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్యకు శివాలయం కాలనీవాసులు హను మంతు, రాములు, నరేష్, ప్రశాంత్ వినతిపత్రం గురువారం అందించారు. ఈ వినతిలో స్థానికులు త్వరలో జరగబోయే వార్డుల విభజన సమయంలో ఒకే వార్డులో ఉండే విధంగా చూడాలని కోరారు. 16వ వార్డులో ప్రజ్ఞాపూర్, లక్ష్మీ ప్రసన్న నగర్, శివాలయం నగర్, బాలాజీ నగర్, సిరి ఎన్క్లేవ్, 17వ వార్డులో ఆఫీసర్స్ కాలనీ, శివాలయం నగర్, విశ్వతేజ కళాశాల ముం దు రోడ్డుకు కొంత భాగాన్ని కలిపి 17వ వార్డుగా ప్రకటించినట్లు వారు పేర్కొన్నారు. రెండు వార్డుల మధ్యన ఉండటంవల్ల అభివృద్ధి పనుల చేయడంలో స్థానిక కౌన్సిల్ సభ్యులను ఎవరిని అడగాలో తెలియని పరిస్థితి ఉందని వారు పేర్కొన్నారు. 16,17 వార్డు విభజన తిరిగి చేప ట్టాలని విజ్ఞప్తి చేశారు. కాలనీవాసులు, తదితరులు ఉన్నారు.

నేటి నుంచి జిల్లా ఎస్‌జీఎఫ్ పోటీలు

నవతెలంగాణ-సిద్దిపేట

ఈ నెల 18, 19న జిల్లాస్థాయి ఎస్‌జీఎఫ్ పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాసరెడ్డి, ఎస్‌జీఎఫ్ జిల్లా కన్వీనర్ సౌందర్య తెలిపారు. ఆమె మాట్లాడుతూ పట్టణంలోని బాలుర ప్రభుత్వ పాఠశాలలో 18న అండర్ 14, 17 బాలుర వాలీబాల్, బాలికల ఖో ఖో పోటీలు, 19న అండర్ 14 , 17 బాలుర ఖోఖో, బాలికల వాలీబాల్ పోటీలు ఉంటాయని తెలిపారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ఒరిజినల్ బోనఫైడ్, ఆధార్ కార్డు జిరాక్స్‌తో, టీం ఎంట్రీ ఫారం తో హాజరు కావాలని సూచించారు.

చినుకు పడితే చిత్తడే



నవతెలంగాణ-కొండపాక

మండల కేంద్రమైన కొండపాకలో వేద ఇంటర్నేషనల్ స్కూల్ సమీపంలో ప్రయివేట్ భవనంలో తెలంగాణ రాష్ట వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్వహిస్తు న్నారు. పాఠశాల భవనానికి వెళ్లడానికి చిన్న మట్టి రోడ్డు ఉంది. వర్షం పడగానే ఈ రోడంతా చిత్తడిగా మారుతుంది. వచ్చి పోయే వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. విద్యార్థినీలు సెలవుల అనంతరం పాఠశాలకు తిరిగి వచ్చిన సమయంలో ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు అంతా చిత్తడిగా కావడంతో ఇబ్బందులకు గురయ్యారు.

గజ్వేల్‌లో అభివృద్ధి మరింత చేయాలి


- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గంలో అభివృద్ధి మరింత చెయ్యాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సూచించారు. గురువారం దుబ్బాకకు వెళ్తూ మార్గ మధ్యంలో ఉన్న గజ్వేల్ పట్టణానికి ఆయన రావడంతో ఆయనకు మున్సిపల్ చైర్మెన్ నేతి చిన్న రాజమౌళి ఘనంగా దసరా శుభాకాంక్షలు తెలిపి సన్మానం చేశారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పదేండ్లుగా కేసీఆర్ నాయకత్వంలో గజ్వేల్ అభివృద్ధి చెందిందని గుర్తు చేశారు. గజ్వేల్‌లో మిగిలిపోయిన అభివృద్ధి పనులను చేపట్టేం దుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. మున్సిపల్ అభివృద్ధి సైతం ముందుకు తీసుకపోవాలని చైర్మెన్‌కు ఎమ్మెల్యే సూచించారు. తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. గజ్వేల్ అన్ని రంగాల్లో అభివృద్ధిపరి చేందుకు రాజకీయాలకతీతంగా కృషి చేయాలని, ప్రత్యేక పేరు గజ్వేల్‌కు ఉందని ఆయన అన్నారు. కేసీఆర్ రాష్ట్రాన్ని సాధించి గజ్వేల్ అసెంబ్లీ స్థానం నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలవడం ఇక్కడ ప్రజల అదృష్టమని అన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరం



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని చేబర్తి ప్రాథమిక పాఠశాలలో గురువారం మెడిసిటి హాస్పి టల్ మేడ్చల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరం లో 105 మంది విద్యార్థులకు చెవి, ముక్కు, గొంతు, చర్మ, కంటికి, పరీక్షలు నిర్వ హించి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్లు జాహ్న వి, స్మారన్, దీప్తి, రేవతి, వెంకటస్వామి, నర్సులు మమత, మార్కెటింగ్ బాబు గౌడ్, నవీన్, ఉపాధ్యాయులు నర్సింలు, స్వాతి, జ్యోతి, తదితరులున్నారు.

మిత్ర డెవలపర్స్ పై చర్యలు చేపట్టాలి


- ఏఐఏవైఎస్ మండల ఉపాధ్యక్షుడు మాసం బాబు
- తహసిల్ కార్యలయంలో ఫిర్యాదు

నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని తోటపల్లి గ్రామ శివారులోని సర్వే నంబర్ 121 యందు జంగ మల్లయ్య కుంట శిఖం భూమిని అక్రమించి మిత్ర డెవలపర్స్ ఫాం ల్యాండ్స్ పేరునా రియల్ ఎస్టేట్ వ్యాపారం నిర్వహిస్తున్న నిర్వహాకులపై అధికారులు చర్య లు చేపట్టాలని ఏఐఏవైఎస్ మండల ఉపాధ్యక్షుడు మాసం బాబు విజ్ఞప్తి చేశారు. గురువారం మండల కేంద్రంలోని తహసిల్ కార్యాలయంలోని సిబ్బందికి మిత్ర డెవలపర్స్ పై చట్టపరమైన చర్యలు చేపట్టాలని మాసం బాబు ఫిర్యాదు చేశారు. కుంట శిఖం భూమిని అక్రమించి వ్యాపారం నిర్వహిస్తున్నారని ఇప్పటి కైనా అధికారులు నిర్లక్ష్యం వీడి ప్రభుత్వ భూమిని కాపాడాలని బాబు విజ్ఞప్తి చేశారు.

యాసంగిలో వేరుశనగ పంట సాగు లాభదాయకం

- మండల వ్యసాయాధికారి టి. నాగేందర్ రెడ్డి



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని ఎర్రవల్లి, మర్కుక్ గ్రామాల్లో వేరుశనగ పంటను సాగు చేస్తున్న రైతుల పొలాన్ని మండల వ్యవ సాయ అధికారి టి.నాగేందర్ రెడ్డి గురు వారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుకు నీటి ఎరు వుల యాజమాన్య పద్ధతులను గురించి వివరించామని తెలిపారు. ఈ యాసం గిలో వరికి బదులుగా రైతులు ఫ్రెంచి బీన్స్ , వేరుశెనగ, ప్రొద్దుతిరుగుడు, కూరగాయ పంటలను సాగు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తంణ అధికారి విష్ణువర్ధన్, రైతులు పాల్గొన్నారు.

జిల్లా గ్రంధాలయ చైర్మెన్‌ను సన్మానించిన హరికృష్ణ



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేటలో కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో కొత్తగా నియమితులైన సిద్దిపేట జిల్లా గ్రంధాలయం చైర్మెన్ కేడం లింగమూర్తి సిద్దిపేట నియోజ కవర్గం ఇంచార్జి పూజల హరి కృష్ణను మర్యాద పూర్వకంగా కలిసి, సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పూజల నూతనంగా నియమితులైన లింగమూర్తిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్‌లో ఇంకా మంచి పదవులు పొం దాలని కోరడం జరిగిందనీ, కాంగ్రెస్‌లో కష్ట పడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని, పదవులు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు బొమ్మల యాదగిరి, కౌన్సిలర్ బుచ్చి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రాములు, మహిపాల్ రెడ్డి, సలీం, ప్రవీణ్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎఫ్డీసీ చైర్మెన్



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని నర్సన్నపేట గ్రామానికి చెందిన యెంబరి బాల నర్సయ్య (46) ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. గురువారం మృతుని కుటుంబాన్ని మాజీ చైర్మెన్ ప్రతాప్ రెడ్డి పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. మండల బీఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ తాండ పాండు గౌడ్, మాజీ జెడ్పీటీసీ యెంబరి రామచంద్రం, మాజీ వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ మాధవి రాజిరెడ్డి, మాజీ ఎంపీటీసీ నరేందర్, ఆధ్వర్యంలో రూ. 35వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పూడెం రాంరెడ్డి, నర్సింలు, తుమ్మ కృష్ణ, తదితరులున్నారు.


పట్టాల్లేని వారికి పరిహారమిచ్చారు

నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని దాచారం గ్రామ శివారులోని 124 సర్వే నంబర్ యందు పట్టా రైతులకు అన్యాయం చేసి పట్టాల్లేని వారికి అధికారులు పరిహారమందించారని అసలైన పట్టా రైతులకు పరిహారమందించాలని పలువురు రైతులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం పారిశ్రామిక అభివృద్ధి కోసం 124 సర్వే నంబర్ యందు రైతుల పట్టా భూములు తీసుకుని టీఎస్ఐఐసీ సంస్థకు అందజేసిందని భూములు కోల్పోయిన అసలైన రైతులకు పరిహారమం దించాలని గురువారం మండల కేంద్రంలోని తహసిల్ కార్యాలయంలో పలువుర రైతులు వినతిపత్రమందజేశారు. గతంలో పనిచేసిన తహసీల్దార్, ఆర్ఐ, సర్వేయర్ అక్రమాలకు పాల్పడి అసలైన రైతులకు అన్యాయం చేశారని ఇప్పటికైనా సంబంధిత అధికారులు భూముల కోల్పోయిన అసలైన రైతులకు పరిహారమందజేసి న్యాయం చేయాలని రైతులు విజ్ఞప్తి చేశారు.

ధాన్యం సేకరణను ఇబ్బందులు లేకుండా నిర్వహించాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి (రెవెన్యూ)




నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్

జిల్లాలో వరిధాన్యం కొనుగోలు కేంద్ర నిర్వహకులకు, మండల వ్యవసాయ, వ్యవసాయ విస్తరణ అధికారులకు శిక్షణా కార్యక్రమంను గురువారం సమీకృత కలెక్టరేట్ కార్యా లయంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు ఏ దశలోనూ ఇబ్బం దులకు గురికాకుండా, పూర్తి పారదర ్శకంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు. నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చే రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తి స్థాయిలో మద్దతు ధర అందేలా చూడాల్సిందిగా ఆదేశించారు. జిల్లాలో ఈ ఖరీఫ్‌లో సుమారు 3.17లక్షల ఎకరాల విస్తీర్ణంలో వరి పంట సాగు చేశారు. మొత్తం దిగుబడి 8,03,530 మెట్రిక్ టన్నుల ధాన్యం, దీనిలో రైతుల అవసరాలు, ఇతరత్రా బహిరంగ కొనుగోళ్ళు పోను 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయుటకై ప్రణాళిక సిద్ధం చేయాలనీ ఆదేశించారు. ఇందులో 3.25లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దొడ్డు రకం మిగతా 75వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సన్న రకం. జిల్లాలో మునుపు సీజనులో వలె 417 కొనుగోళ్ళు కేంద్రాల ద్వారా(ఐకేపీ-211, పీఏసీఎస్-200, ఎఎంసీ-06) ధాన్యం కొనుగో లు చేయబడు తందని అన్ని కొనుగోలు కేంద్రా లలో ప్యాడి క్లీనర్లు, వేయింగ్ స్కేల్, మాయిశ్చర్ మీటర్, డయల్ కాలిపర్, టార్పాలిన్లు ఖచ్చితంగా అందుబాటులో ఉంచి పనిచేయు స్థితిలో ఉండేలా చూసుకోవాలి అని, రైతులకు ఇబ్బంది కలగకుండా కొనుగోలు కేంద్రాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి అని సూచిం చారు. అలాగే సన్నరకం ధాన్యం కొనుగోళ్ళు కేంద్రాల ద్వారా మద్దతు ధర పొందే రైతులకు ప్రభుత్వం క్వింటాలుకు రూ.500 అదనంగా చెల్లిస్తుందని, సన్నరకం ధాన్యంను (66) కొనుగోళ్ళు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయబడుతందని తెలిపారు. జిల్లాలో (32) కొనుగోళ్ళు కేంద్రాళ్ళు ప్రారం భం అయ్యాయి, మిగతా అన్ని కేంద్రాలు కూడా (02) రోజుల్లో ప్రారంభం చేయాల నీ ఆదేశించారు. ధాన్యం సేకరణకు అవసరమైన గన్నీ బ్యాగులను సమకూర్చాలని జిల్లా పౌర సరఫరా మేనేజరును ఆదేశించారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు, జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం నిలువకై మధ్యంతర గోడౌన్ లను గుర్తించి ధాన్యం, తదుపరి ఆదేశాలు వచ్చే వరకు ధాన్యం భద్రపరాచాలని ఆదేశించారు. ఏమైనా సమస్యలు ఉన్నచో జిల్లా కంట్రోల్ రూం 7995050808, 7995050 809 ను సంప్రదించాలన్నారు. సమావేశంలో డీఆర్‌డీవో, డీసీఎస్‌ఓ, డీఎంసీఎస్‌సీ, డీఏఓ, డీసీఓ, కొనుగోలు కేంద్ర నిర్వహకులు, మండల వ్యవసాయ, వ్యవసాయ విస్తరణ అధికారులు ఆర్‌టీవో, డీఏఓ, డీఎంఓ, మిల్లర్ల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా రెవెన్యూ డివిజన్ సాధనకు ఉద్యమం


- సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి రాళ్లబండి నాగరాజు



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన ఉద్యమాన్ని రాజకీయ పార్టీలకు అతీ తంగా ఉధృతం చేస్తామని సీపీఐ(ఎం) చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్లబండి నాగరాజు అన్నారు. చేర్యాల పట్టణ కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాల యంలో గురువారం ఆ పార్టీ పట్టణం 1వ, 2, పెద్దమ్మ గడ్డ వార్డుల శాఖ మహాసభలు మేర్గోజు సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. మహాసభలో చేర్యాల రెవెన్యూ డివిజన్ పై పోరాటాన్ని ఉధృతం చేయాలని తీర్మానించారు. మహాసభలో రాళ్లబండి నాగరాజు పాల్గొని మాట్లాడుతూ చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, దూల్మిట్ట మండలాల్లో ఉన్న 53 గ్రామ పంచాయతీలను కలిపి రెవెన్యూ డివిజన్ కోసం గత 8 ఏండ్లుగా అనేక రూపాలుగా పోరాటాలు చేయడం జరిగిందని తెలిపారు. గత పదేండ్లుగా రాష్ట్రాన్ని పరిపాలించిన బీఆర్ఎస్ గాని, 10 నెలల క్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కానీ రెవెన్యూ డివిజన్ పట్ల మాట్లాడకపోవడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. చేర్యాల ప్రాంతాన్ని కుక్కలు చింపిన విస్తారిలాగా చేశారని కొన్ని ప్రభుత్వ శాఖలను సిద్దిపేట, హుస్నాబాద్, గజ్వేల్‌లకు అప్పజెప్పి ఈ ప్రాంతాన్ని విచ్ఛిన్నం చేసి ఇక్కడి ప్రజలను ఇబ్బందులకు గురిచేశారని, దీనిని సరి చేసుకోవాలంటే చేర్యాలను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాల్సిందేనన్నారు. పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ మహాసభలో ఆముదాల రంజిత్ రెడ్డిని శాఖ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహాసభలో ఇప్పకాయల రాములు, ఆముదాల నర్సిరెడ్డి, ఇప్పకాయల శోభ, ముస్త్యాల ప్రభాకర్, ఖాతా పర్శరాములు, కే.కనకమ్మ డి.కనకమ్మ, బోదాసు మల్లయ్య, కొంగరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

పనులు ప్రారంభంతో మిఠాయిలు పంచిన బీఆర్ఎస్





నవతెలంగాణ-చేర్యాల


మండలం కడవేరుగు గ్రామ సమీపంలోని లోలెవల్ కల్వర్టు ప్రదేశంలో వంతెన నిర్మాణ పనులు ప్రారంభం పట్ల గురువారం పని ప్రదేశం వద్ద బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్ మాట్లాడుతూ జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి కృషితోనే నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని అన్నారు. చేర్యాల నుంచి యాదగిరిగుట్ట, కొమురవెల్లి పుణ్యక్షేత్రాల తోపాటు హైదరాబాద్ వెళ్లే అనేక మంది ప్రయాణికులు ఈ రోడ్డు వెంబడి ప్రయాణం చేస్తుంటారని, లోలెవల్ వద్ద నీటి ప్రవాహం ఎక్కువ ఉండటం చేత ప్రయాణికుల రాకపోకల కు అనేక ఇబ్బందులు ఉండేవని ప్రయాణికుల ఇబ్బందులను గుర్తించిన నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం,అప్పటి జిల్లా మంత్రి హరీశ్‌రావు వంతెన నిర్మాణానికి రూ.2 కోట్ల 72 లక్షలు మంజూరు చేసి టెండర్ ప్రక్రియ అప్పటికే పూర్తయిందని తెలిపారు.అసెంబ్లీ ఎన్నికల కోడ్ కారణంగా పనులు ఆలస్యం అయ్యాయని దీనికి తోడు కాంగ్రెస్ ప్రభుత్వం గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరు అయిన పనులను నిలిపివేస్తూ అధికారులు ఆదేశాలు జారీ చేయడంతో పనులు ఇప్పటివరకు నిలిచి పోయాయని ఆరోపించారు. ఈ ప్రాంత ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఎమ్మె ల్యే ప్రత్యేక కృషి తో ఇంజనీరింగ్ విభాగం, జిల్లా కేంద్రంలో కలెక్టర్ ఏర్పాటు చేసిన రివ్యూ సమావేశంలో మంత్రి దృష్టికి తేవడంతో అప్రమత్తమైన అధికారులు బుధవారం పనులు ప్రారంభించారని తెలిపారు. వంతెన నిర్మాణానికి సంబంధిం చిన నిధులు, టెండర్ ప్రక్రియ బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే పూర్తయిందన్నారు. ఈ ప్రాంత ప్రజల ఇబ్బం దులను దృష్టిలో పెట్టుకొని అధికారుల వెంటపడి పనుల ప్రారంభానికి కృషి చేసిన ఘనత ఎమ్మెల్యే పల్లాకే దక్కుతుం దన్నారు. మిఠాయిలు పంచుకుంటూ ఈ సందర్భంగా ఎమ్మె ల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కడవేరుగు, పెద్దరాజుపేట, పోతిరెడ్డిపల్లి, నాగపురి, శభాష్ గూడెం గ్రామాల ప్రజలతో పాటు తాజా మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పెండింగ్ డీఏలను వెంటనే ప్రకటించాలి

- టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గ్యాదరి పరమేశ్వర్







నవతెలంగాణ-సిద్దిపేట

ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం బకాయి పడిన నాలుగు డీఏలను ప్రకటించి, ఉద్యోగులకు ఆర్థిక వెసులుబాటు కల్పించాలని తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియ న్ జిల్లా అధ్యక్షులు గ్యాదరి పరమేశ్వర్ ప్రభుత్వాన్ని కోరారు. టీఎన్జీవో జిల్లా కార్యవర్గ సమావేశంలో జిల్లా కార్యదర్శి కోమండ్ల విక్రం రెడ్డితో కలిసి ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉద్యోగస్తులు అందరికీ దసరా, దీపావళి శు భాకాంక్షలు తెలియజేస్తూ, నూతన ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లడానికి ఉద్యోగస్తులందరూ కృషి చేస్తున్నారని అన్నారు. సిద్దిపేట జిల్లాలో ఉన్న ప్రభు త్వంచే గుర్తింపు పొందిన సంఘాలచే జెయింట్ స్టాఫ్ కౌన్సి ల్ సమావేశాన్ని నిర్వహించాలని, ప్రభుత్వ ఉద్యోగులు రావలసిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలనీ, సీపీఎస్ విధానాన్ని రద్దు చేస్తూ, పాత పెన్షన్ విధానాన్ని ఉద్యోగులకు అమలు చేయాలని, అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్స్ నూతనంగా తీసుకొచ్చిన డిజిటల్ క్రాప్ సర్వేలో వారితోపాటు ఒకరిని సహాయకులుగా నియమించా లని, సిద్దిపేట జిల్లా నీటిపారుదల శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని, జిల్లాలో పని చేస్తున్న ఉద్యోగులకు కలెక్టరేట్ వద్ద ఇళ్ల స్థలాలు కేటాయిం చాలని, 317 జీవోను రద్దు చేస్తూ జీవో ద్వారా బదిలీలైన ఉద్యోగులను స్థానికత ఆధారంగా బదిలీలు చేయాలని, ఉద్యోగులకు రెండవ పీఆర్సిని వెంటనే ప్రకటించాలని, ఉద్యోగులకు ఆరోగ్య భద్రతకు సంబంధించిన ఈ హెచ్ఎస్ పథకాన్ని ఉద్యోగుల సంక్షేమ నిధితో ప్రారంభించాలని, కలెక్టర్ కార్యాలయం వద్ద రెవెన్యూ సంఘానికి కేటాయించిన స్థలంతో పాటు, టీఎన్జీవో సిద్దిపేట జిల్లా కూడా ఆ పరిసర ప్రాంతాల్లో మూడు ఎకరాలను కేటాయించాలని సంఘం తీర్మానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు నిమ్మ సురేందర్ రెడ్డి, కోశాధికారి అశ్ఫక్ అహ్మద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు, సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు, తాలూకా అధ్యక్ష కార్యదర్శులు, ఫోరం అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- రాయపోల్

ప్రభుత్వం ఉపాధ్యాయుల పెండింగ్ డీఏలను విడుదల చేయాలని టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సుంచు నరేందర్ అన్నారు. గురువారం మండలం బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయున్ని నియమిం చాలని, ఎస్‌జీటీ ఉపాధ్యాయులకు గత ప్రభుత్వం ఇస్తానన్న 5 వేల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయ పోస్టులను మంజూరి చేసి పదోన్నతి ఇవ్వాలని, పెండింగ్ డీఏలు విడుదల చేయాలనీ ప్రభుత్వాన్ని కోరారు. డీఏలు ఇవ్వడం ప్రభుత్వాల బాధ్యతని డీఏలు పొందడం ఉద్యోగుల హక్కు అన్నారు. అంతేగాని ప్రభుత్వాలు ఇచ్చే పండుగల కానుకలు కావని, ఒకటో తారీకు జీతాలు ఇచ్చుడు ఎలాగో ఆరు నెలలకు ఒకసారి డీఏ ఇవ్వడం కూడా ఒక పద్ధతని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ మండల అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కనకయ్య, సీనియర్ నాయకులు రాములు, నర్సింలు గౌడ్, హరీష్, కరుణాకర్, మెట్టురామ్, వరప్రసాద్, యాదయ్య పాల్గొన్నారు.

నవతెలంగాణ-మిరుదొడ్డి

ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించాల్సిన డీఏ(కరువు భత్యాలు) లను వెంటనే విడుదల చేయాలని ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మ్యాడ శ్రీధర్ అన్నారు. ఎస్టీయూ సభ్యత్వ నమోదులో భాగంగా మండలంలోని కాసులాబాద్, మిరుదొడ్డి, అందే, అల్వాల, చెప్యాల పాఠశాలలో ఉపాధ్యాయుల నుంచి సభ్యత్వం సేకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అపరిష్కృత ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం జరగాలని, ప్రభుత్వం ఇవ్వాల్సిన డి.ఏ లను వెంటనే ప్రకటించాలని అన్నారు. 317ఉపాధ్యాయులకు న్యాయం చేకూర్చాలని, స్థానికత ఆధారంగా వారికి జిల్లాల్లో అవకాశం కల్పించాలన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం లో మండల అధ్యక్షులు లొంకల సంపత్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి మండల బాలనర్సయ్య మండల ఆర్థిక కార్యదర్శి కంచర్ల వెంకటేశ్వర్లు, జిల్లా బాధ్యులు పోలీస్ యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

నేటి జర్నలిస్టులకు స్ఫూర్తిదాయకం షోయబుల్లాఖాన్

- రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు



నవతెలంగాణ-రాయపోల్

నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తన కలంతో ప్రశ్నించిన నికార్సైన కలంవీరుడని, నేటి జర్నలిస్టులకు షోయబుల్లాఖాన్ ఎంతో స్ఫూర్తిదాయకమని రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు అన్నారు. గురువారం మండల కేంద్రం ప్రెస్ క్లబ్ లో షోయబుల్లాఖాన్ 104 వ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూసమసమాజం కోసం, అణగారిన అమాయక ప్రజల కోసం ఏదో చేయాలన్న తపనతో షోయబ్ జాతీయోద్యమ స్ఫూర్తితో జర్నలిజాన్ని వృత్తిగా ఎంచుకొని మొదట షోయబ్ 'తేజ్ 'అనే ఉర్దూ పత్రికలో ఉప సంపాదకుడిగా చేరాడు. చివరకు 'తేజ్' పత్రి కను నిషేధించారు. తేజ్ పత్రిక తర్వాత మందుముల నర్సిం గరావు ఆధ్వర్యంలో వెలువడుతున్న 'రయ్యత్' అనే ఉర్దూ దినపత్రికలో చేరాడు. కొంత కాలానికి నిజాం ప్రభు త్వం 'రయ్యత్' పత్రికను కూడా మూసివేయించింది. తన భార్య, తల్లి ఆభరణాలు అమ్మి 'ఇమ్రోజ్' అనే ఉర్దూ పత్రికను ప్రారంభించాడు. 'ఇమ్రోజ్' అంటే 'నేడు' అని అర్థం. నిజాం సంస్థానాన్ని ఇండియన్ యూనియన్ లో విలీనం చేయాల్సిందేనని ఖరాఖండిగా చెబుతూ సంపాదకీయాలు రాసిన అక్షర వీరుడన్నారు. విశాల దేశ ప్రయోజనాల దృష్ట్యా విలీనం తప్పనిసరని పేర్కొన్నాడు. 'పగటి ప్రభుత్వం-రాత్రి ప్రభుత్వం' పేరుతో 1948 జనవరి 29 న ఒక వ్యాసంలో ఇత్తెహాదుల్ ముసల్మీన్ సంస్థపై ఎందుకు నిషేధం విధించదు అంటూ తీవ్ర విమర్శనాస్త్రాలు సంధించిన ధైర్యశీలి షోయబుల్లాఖాన్. అలాంటి కలం వీరుడినీ నేటి జర్నలిస్టులు స్ఫూర్తిదాయంగా తీసుకొని ముందుకు సాగాల న్నారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ ప్రెస్ క్లబ్ కోశాధికారి నర్సింలు, జర్నలిస్టు సభ్యులు మన్నె గణేష్, కనుక స్వామి, ప్రజా సంఘాల నాయకులు లింగం శ్రీకాంత్ నవీన్ భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ నిర్లక్ష్యం వలనే ప్రజలకు శాపం

- మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడి పల్లి భాస్కర్



నవతెలంగాణ-గజ్వేల్

గత ప్రభుత్వంలో గజ్వేల్ అభివృద్ధిపై కేసీఆర్ నిర్లక్ష్యం చేయడం వల్ల ఇది ప్రజలకు శాపంగా మారిందని మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడి పల్లి భాస్కర్ అన్నారు. గురువారం ఆయన ఇంటిలో విలేకరులతో మాట్లాడుతూ ముఖ్య మంత్రిగా ఉండి కేసీఆర్ గజ్వేల్‌ని పట్టించుకోలేదని ఇతరు లకు అప్పగించడం వల్ల నిధులన్నీ సిద్దిపేటకు తరలిపోయి నట్లు విమర్శించారు. సంబంధిత శాఖ అధికారులు కూడా నోరు తెరవలేకపోయారని అన్నారు. కేసీఆర్, హరీశ్‌రావు నిర్లక్ష్యం మూలంగానే గజ్వేల్ రింగ్ రోడ్డు, కోట మైసమ్మ రోడ్డు, అభివృద్ధి పనులు నిర్లక్ష్యానికి గురైనట్లు అన్నా రు. కోట మైసమ్మ రోడ్డు విషయంలో పేదలకు న్యాయం జరగలేదని వారం దరికీ డబుల్ బెడ్ రూమ్ ఇచ్చినట్ల యితే రోడ్డు పూర్తి చేసేవారని అప్పుడు మంత్రి హరీశ్ రావు ఏమాత్రం పట్టించుకోలేదని పేర్కొన్నారు. స్థానిక నాయకు లు నోరు తెరువలేకపోయారని విమర్శించారు. ఇప్పుడు కాంగ్రెస్‌పై విమర్శ చేయడం సిగ్గుచేటు అన్నారు. అంతేకా కుండా కాంగ్రె స్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని అన్నా రు. కేసీఆర్‌ను మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించి రెండుసార్లు సీఎంను చేసిన ఘనత గజ్వేల్ ప్రజలకు ఉందని అన్నారు. సీఎంగా ఉండి కేసీఆర్ గజ్వేల్‌కు ఒరగబెట్టింది ఏమి లేదన్నారు. ఇప్పుడు శాసనసభ్యులుగా ఉన్న గజ్వేల్ కి రావడం లేదని వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రైతు బీమా రైతు భరోసా పథకాలతో పాటు మహి ళలకు ఉచిత బస్సు ప్రయాణం 500 గ్యాస్ సిలిండర్ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఇందిరమ్మ కమిటీల ద్వారా అర్హులైన వారికి రూ.ఐదు లక్షల ఆర్థిక సాయం అందించే పథకం ప్రారంభం కానుందని తెలిపారు. గత 10 ఏండ్లు అధికారంలో ఉండి రూ.లక్షల కోట్ల అవినీతికి పాల్పడ్డారని గత పాలకులపై ఘాటుగా విమర్శించారు.

విద్యార్థులకు చట్టాల పై గజ్వేల్ షీటీం అవగాహన



నవతెలంగాణ-మర్కుక్

గురువారం మండల పరిధిలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల దామరకుంటలో విద్యార్థు లకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, తదితర అంశాలపై గజ్వేల్ షీటీమ్, ఏఎస్ఐ శ్రీరాములు,మర్కుక్ ఎస్ఐ దామోదర్‌లు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సాధికారతకు పెద్దపీట వేయడం జరుగుతుందని అన్నారు. చదువుకునే సమయంలో ఎలాంటి చెడు ఆలోచనలకు తావియ్యకుండ, విద్యార్థులు చదువు పై ధ్యాస పెట్టాలన్నారు. ఏకాగ్రతతో విద్యను అభ్యసించాలని, సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తుల వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని ఇష్టపడి చదువుకోవాలన్నారు. షీటీమ్ యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధులు, సైబర్ నేరాల గురించి, ఫోక్సో చట్టాలు , బాల్య వివాహాలు, ఇవి టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాలపై వివరించారు. సోషల్ మీడియా పరిణామాల సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుంచి ఎలా రక్షణ పొందాలి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణ చట్టాలు, సోష ల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల గురించి తెలిపారు. మహిళా కానిస్టే బుళ్ల శ్యామల, రామచం ద్రారెడ్డి. మహేష్, పాఠశాల ప్రధానో పాధ్యాయులు బాల్ రెడ్డి, ఉపాధ్యా యులు, విద్యార్థులు, ఉన్నారు.

వడ్ల కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

నవతెలంగాణ-నంగునూరు

వరి కోతలు ప్రారంభమై పది రోజుల కావొస్తున్న నేటికీ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించ లేదని, వెంటనే కేంద్రాలను ప్రారంభించాలని భారతీయ కిసాన్ సంఘ్ మండల అధ్యక్షుడు మెతుకు రవీందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి జీడిపల్లి రజినీకర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం వారు మాట్లాడుతూ కోసిన వరి దాన్యం కొనుగోలు కేంద్రాల్లో పేరుకపోయిందన్నారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో దళారులు వరి ధాన్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాటు ధర రాక మనోవేదనకు గురువుతున్నారన్నారు. దీంతో రైతులకు పెట్టిన పెట్టుబడి రాక ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందన్నారు. వెంటనే ప్రభుత్వ అధికారులు స్పదించి నంగునూరు మండలంలోని వివిధ గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని కోరారు.

ఆనాడు ప్రతిపక్షం కనిపియ్యలేదా..?

నవతెలంగాణ-సిద్దిపేట

ఆనాడు ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో ప్రజా ప్రతినిధులను, కౌన్సిలర్లని కాదని అధికారులను నియమించి ఇష్టానుసారంగా పథకాలు పంపిణీ చేసిన మీరు, ఇప్పుడు ఇందిరమ్మ కమిటీల్లో ప్రతిపక్ష నాయకులను ఎలా నియమిస్తారో చెప్పాలని కాంగ్రెస్ కౌన్సిలర్లు, నాయకులు సాకి ఆనంద్, రియాజ్, మహేందర్, ఎల్లంలు బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులను ప్రశ్నించారు. గురువారం పట్టణంలో విలేకరులతో వారు మాట్లాడుతూ హరీశ్‌రావు బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎప్పుడైనా కార్యకర్తలకి విలువ ఇచ్చా రా అని ప్రశ్నించారు. ఇప్పుడున్న ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో సిద్దిపేట జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ, మంత్రి పొన్నం.ప్రభాకర్, మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు ఇందిరమ్మ కమిటీలలో సభ్యులు కాంగ్రెస్ కార్యకర్తలే ఉంటారనీ అన్నారు. నేను ఎమ్మెల్యేని, నేను చెప్పినట్టు అన్ని నడుస్తాయి, నాఇష్టానుసారంగా నేను అన్ని నడిపిస్తాను అని అంటే కుదరదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ చేపట్టిన పథకాలను ప్రజల్లోకి పోనియకుండా హరీశ్‌రావు అడ్డుకుంటున్నారని, కాంగ్రెస్ చేపట్టే అన్ని పథకాలు గడప గడప కి అందేందుకు పూజాల హరికృష్ణ నేతృత్వంలో పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకు లు దాస ఆంజనేయులు, వహీద్, అక్బర్, సంతోషి తదితరులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలి

- చైర్ పర్సన్ వనిత

నవతెలంగాణ-దుబ్బాక



రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని, దళారులను నమ్మి మోసపోవద్దని మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి కోరారు. గురువారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ చైర్మెన్ శేర్ల కైలాష్ తో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తెల్ల కాగితం లాంటివాడని, కాంగ్రెస్ నాయకులు అనవసరంగా ఆయనపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. నిరంతరం ప్రజల కోసమే తపించే ఎమ్మెల్యేను విమర్శిస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ఇల్లందుల శ్రీనివాస్, యాదగిరి, పీఏసీఎస్ డైరెక్టర్లు, మాజీ జెడ్పీటీసీ కే.రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గుండెల్లి ఎల్లారెడ్డి, కే.కిషన్ రెడ్డి, ఏఎంసీ సెక్రెటరీ సురేష్, ఏఎంఎస్ సరిత, పీఏసీఎస్ సీఈఓ ఎమ్.మోహన్, కరుణాకర్ పలువురు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నమ్మదగిన తెలుగు దినపత్రిక

5

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శుక్రవారం | 18 అక్టోబర్ 2024 | www.navatelangana.com

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-రాయపోల్



బీఆర్ఎస్ కార్యకర్తలను కష్టసుఖాల్లో అండగా ఉండి కంటికి రెప్పలా కాపాడుకుంటుందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. గురువారం దౌల్తాబాద్ మండలం తిరుమలాపూర్ గ్రామంలో మృతి చెందిన కార్యకర్తల కుటుంబాలను పరామర్శించి పార్టీ సభ్యత్వ బీమా చెక్కును అందజేశారు. ఆయన మాట్లాడుతూ గత కొద్ది నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యాకటి కిష్టయ్య కుటుంబానికి పార్టీ సభ్యత బీమా రూ.2 లక్షల చెక్కు అందజేశామన్నారు. తన కొడుకు చదువుల కోసం సాయం చేస్తామని హామీ ఇచ్చామన్నారు. అనంతరం ఐదు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన మాజీ ఏఎంసీ డైరెక్టర్ నీరుడు సత్యనారాయణ కుటుంబాన్ని పరామర్శించి వారికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సయ్యద్ రహీముద్దీన్, దుబ్బాక నియోజకవర్గం బీసీ సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్, మండల ప్రధాన గడ్డం నాగరాజు, గ్రామ అధ్యక్షులు రమేష్ గౌడ్, నాయకులు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ డీఈగా రామచంద్రయ్య


నవతెలంగాణ-సిద్దిపేట



సిద్దిపేట విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్‌గా రామచంద్రయ్య బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ డీఈగా పనిచేస్తున్న మహేష్ కుమార్ బదిలీపై హైదరా బాద్ వెళ్లారు. ఆయన స్థానంలో వచ్చిన రామచంద్రయ్య సిద్దిపేట డివిజనల్ కార్యాలయంలో బాధ్యతల స్వీకరించారు.

ఇండస్ట్రియల్ పార్క్ కోసం స్థలం కేటాయింపు


నవతెలంగాణ-అక్కన్నపేట



అక్కన్నపేట మండలంలో త్వరలో రాబోతున్న ఇండస్ట్రియల్ పార్కు కోసం స్థలం కేటాయింపు చేయడం జరిగిందని తాహసీల్దార్ అనంతరెడ్డి అన్నారు. గురువారం 387/1 సర్వే నెంబర్‌లో ప్రభుత్వ స్థలం 83 ఎకరాలను గుర్తించి ఆ స్థలానికి సంబంధించిన స్కెచ్ టీఎస్ ఐపాస్ జోనల్ మేనేజర్ మేడ్చల్ సిద్దిపేట జోన్ అధికారులకు అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ యాదగిరి, సర్వేయర్ లక్ష్మి నారాయణ, శ్రీనాథ్, శ్రీనివాస్, పాల్గొన్నారు.

పాఠశాలకు విరాళం అందించిన పూర్వ విద్యార్థి


నవతెలంగాణ-మద్దూరు



దూల్మిట్ట మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2008 - 2009లో చదువుకున్న పూర్వ విద్యార్థి మూలుగా గణేష్, అనే పూర్వ విద్యార్థుల అభివృద్ధికి తన వంతు సహకారంగా రూ.10వేలను. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్ రెడ్డికి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా మూలుగ గణేష్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో భాగంగా తాను చదువుకున్న పాఠశాలలకు తన వంతు సహకారం అందిస్తానని తెలపడం జరిగిందని. అందులో భాగంగానే పాఠశాలకు విరాళం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మెన్ నాచగోని లక్ష్మి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కట్ట మైసమ్మ విగ్రహా పున: ప్రతిష్ట మహొత్సవం


నవతెలంగాణ-మర్కుక్



మండల కేంద్రమైనలోని మర్కుక్ పాములపర్తి గ్రామాల మధ్య గల చెరువు కట్టమీద ఉన్న కట్టమైసమ్మ దేవాలయంలో అమ్మవారి విగ్రహం పున:ప్రతిష్ట ప్రధాన అర్చకులు అప్పాల మాధవశర్మ బృందం కార్తీక్ శర్మ,శశిపంతులుఆధ్వర్యంలో గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం స్థాపిత దేవత పూజ, స్థాపిత హెూమాలు, పుష్పాదివాసము, ధాన్యాదివాసము, షయ్యదివాసము తదితర కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బబ్బూరి మల్లేశం గౌడ్ అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, నిర్వహకులు ఊషికేల ఎల్లం, హరిశంకర్, సుర్వీ బాలనర్సయ్య, రమేష్ గుప్తా, ఆకుల అనిల్, ర్యాకం స్వామి, బబ్బూరి శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్, తదితరులున్నారు.

అక్రమంగా తరలిస్తున్న 14.40 క్వింటాళ్ల బియ్యం సీజ్

నవతెలంగాణ-మర్కుక్



అక్రమంగా తరలిస్తున్న 14.40 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు సీజ్ చేసి, కేసు నమోదు చేశారు. ఈ ఘటన మర్కుక్ మండలంలోని చేబర్తి గ్రామ వద్ద చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పీడీఎస్ బియ్యాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా, రాజపేట మండల పరిధిలోని పుట్టగూడెం గ్రామానికి చెందిన మాలోత్ ప్రవీణ్అక్రమంగా బోలేరా మినీ వ్యాన్ (టీజి 30 టీ 0340) లో (14.40 క్వింటాళ్ల) పీడీఎస్ బియ్యాన్ని తరలిస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు చేబర్తిలో మర్కుక్ ఎస్ఐ దామోదర్ తన సిబ్బందితో పట్టుకుని రేషన్ బియ్యంతో పాటు మినీ వ్యాన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ దామోదర్ మాట్లాడుతూ అక్రమంగా పీడీఎస్ బియ్యాన్ని తరలిస్తే శాఖ పరమైన చర్యలు తప్పని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐఏఎస్ రవీందర్, తదితరులున్నారు.

కేజీబీవీలో వాచ్ ఉమెన్ పోస్ట్‌కు దరఖాస్తులు ఆహ్వానం


నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పట్టణ కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో ఖాళీగా ఉన్న వాచ్ ఉమెన్ పోస్ట్‌కు దరఖాస్తు చేసుకోవాలని కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ టీ.స్వాతి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండల పరిధిలోనిపదో తరగతి ఉత్తీర్ణులై ఆసక్తి కలిగి ఉన్న మహిళలు ఈనెల 22 వరకు కేజీబీవీలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

అదుపు తప్పి మరో కారును ఢీకొట్టిన కారు


- ప్రమాదంలో ఒకరు మృతి

నవతెలంగాణ-కొండపాక



రాజీవ్ రహదారి పై కారు అదుపు తప్పి పక్కనే ఉన్న మరో కారుని ఢీకోట్టిన ప్రమాదంలో ఒకరు మృతి చెందిన సంఘటన కుకునూర్ పల్లి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. కుకునూర్ పల్లి ఎస్ఐ పి శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణానికి చెందిన కార్వ రాజేష్ (42) హైదరాబాదులో నివాసం ఉంటున్నాడు. కార్లో రాజేష్ హైదరాబాదు నుంచి బయలుదేరి బెల్లంపల్లిలోని కుటుంబ సభ్యులను కలిసి తీరుగు ప్రయాణంలో మార్గమధ్యలో కుకునూర్ పల్లి గ్రామ శివారు లోని మూలమలుపు వద్దకు రాగనే కారు అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న ఐరన్ రాడ్లకు తగలి ప్రక్కనే ఉన్న మరో కారుకు ఢికోట్టింది. కారులో ఉన్న రాజేష్‌కి తీవ్ర గాయలు అయి అక్కడిక్కడే మృతి చెందాడు. మృత దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దార్యప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు

ఆర్థిక ఇబ్బందులతో రైతు బలవన్మరణం




నవతెలంగాణ-దుబ్బాకరూరల్

ఆర్థిక ఇబ్బందులతో జీవితం పై విరక్తి చెందిన రైతు కౌలుకు చేస్తున్న పొలంలోని కానుగ చెట్టుకు ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ ఘటన అక్బర్ పేట-భూంపల్లి మండలం పోతారెడ్డి పేట గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు, ఎస్ఐ హరీష్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం తాళ్లపల్లి గ్రామానికి చెందిన వేల్పుల అంజయ్య(51), గంగమణి దంపతులు వారికున్న మూడు ఎకరాల పొలంతో పాటు పోతారెడ్డి పేటలోని బండారి పోచాగౌడ్ చెందిన 4 ఎకరాల భూమిని కౌలుకు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. వ్యవసాయం పెట్టుబడి కోసం సుమారు 3 లక్షలకు పైగా అప్పు చేశాడు. ఆర్థిక ఇబ్బందులు, గొడవల కారణంగా తనకు బ్రతకాలని లేదని పలుమార్లు భార్యతో చెబుతూ బాధపడుతుండేవాడు. గురువారం ఉదయం 6 గంటలకు కౌలు పొలానికి వెళ్లొస్తానని ఇంట్లో చెప్పి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామస్తుల ద్వారా మృతుడి భార్యకు సమాచారం తెలియడంతో సంఘటన స్థలానికి వెళ్లిన బోరున విలపించింది. విరక్తి చెంది తన భర్త మృతి చెందడాని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడికి ఇద్దరు కొడుకులు, కూతురు కాగా బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

నిరుద్యోగులకు అవసరమైన శిక్షణ ఇప్పిస్తాను

- జిల్లా గ్రంథాలయ చైర్మెన్ లింగమూర్తి


నవతెలంగాణ-సిద్దిపేట



జిల్లాలో ఎంతమంది నిరుద్యోగులు ఉన్నారో డాటాను తయారు చేసి, వారికి అవసరమైన శిక్షణను ఇప్పిస్తానని జిల్లా గ్రంథాలయ నూతన చైర్మెన్ లింగమూర్తి అన్నారు. గురువారం తన ప్రమాణ స్వీకారం అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు కొండా సురేఖ, దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్ల సహకారంతో ఈ బాధ్యతలు స్వీకరిస్తున్నానని అన్నారు. జిల్లాలో పర్యటించి నిరుద్యోగుల వివరాలు తెలుసుకొని, వారికి ఎలాంటి శిక్షణ అవసరమో తెలుసుకుంటానని అన్నారు. అందరి సహకారంతో గ్రంథాలయాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తా అన్నారు. తమ హుస్నాబాద్ ప్రాంతంలో ఎక్కువమంది చదువుకున్న వారు ఉన్నారని, కానీ అక్కడి భూములు వ్యవసాయానికి తక్కువగా అనుకూలంగా ఉన్నాయని అన్నారు. తనకు అందరి సహకారం అవసరమని అన్నారు.

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలి

- మౌలిక వసతులు లోపిస్తే చర్యలు తప్పవు
- పాఠశాలల్లో క్రీడా దుస్తులు పంపిణీ,
- కాన్గల్‌లో వైకుంఠ రథం, ఫ్రీజర్ ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-తొగుట

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు సహకరిస్తూ కృషి చేయాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని కాన్గల్ గ్రామంలో ప్రాథమికొన్నత పాఠశాలలో మాజీ వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి సహ కారంతో విద్యార్థులకు క్రీడా దుస్తులు, మండల పరిషత్ నిధులతో ఏర్పాటు చేసిన వైకుంఠ రథం, ఫ్రీజర్ ను, పెద్ద మాసాన్ పల్లిలోని పాఠశాలలో బీఆర్ఎస్ యువ నాయకుడు పన్యాల ప్రవీణ్ రెడ్డి సహకారంతో విద్యార్థులకు క్రీడా దుస్తులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధి కోసం మన ఊరు - మన బడి ద్వారా అభివృద్ధి చేసిందని పేర్కొన్నా రు. ప్రయివేటు పాఠశాలల మోజుతో ప్రభుత్వ పాఠ శాలలకు వెళ్లే విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుందని విచారం వ్యక్తం చేశారు. కాన్గల్ పాఠశాలల్లో పారిశుధ్యం లోపించడం పట్ల ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇలాంటి సమస్యలు పునరావృతం అయితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలని, తన వంతుగా సహకారం అందిస్తా మన్నారు. పాఠశాల ఉపాధ్యా యులను ఆయన సన్మానించారు. అనంతరం పలువురికి సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో పార్టీ మండల అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, సొసైటీ చైర్మెన్ కే.హరికృష్ణా రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ దోమల కొమురయ్య, నాయకులు వేల్పుల స్వామి, కంది రాంరెడ్డి, సుతారి రమేష్, కొమ్ము శరత్, చంద్రా రెడ్డి, పబ్బతి శ్రీనివాస్ రెడ్డి,మంగ నర్సింలు, యాదగిరి, అల్వాల రాజి రెడ్డి, మధు సూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం పై ఆగ్రహం

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం పై ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గుడికందుల గ్రామంలో విద్యుత్ ప్రమాదంలో మరణించిన యువ రైతు గోరిటి గురువారెడ్డి కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. విద్యుత్ లూస్ వైర్లు ఉండటంతోనే స్పింకర్ల పైపు కు విద్యుత్ వైర్లు తాకడంతో మరణించాడన్నారు. గురువా రెడ్డి మరణించిన తర్వాత స్తంబాలు వేశారని, ముందు జాగ్రత్త పడితే ప్రాణాలు దక్కేవన్నారు. గురువా రెడ్డి కుటుంబానికి పరిహారం అందేలా చర్యలు తీసు కోవాలని, విద్యుత్ సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని విద్యుత్ ఎస్ ఇ చంద్రమోహన్ ను ఫోన్‌లో ఆదేశించారు. కాన్గల్ గ్రామంలో ఇటీవల మరణించిన ముడికె యాదయ్య కుటుంబాన్ని పరామర్శించారు. వారి కుటుంబానికి అండగా ఉంటా మని హామీ ఇచ్చారు.

బీటీ రోడ్డు మంజూరు చేయాలి

-సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్

నవతెలంగాణ-మద్దూరు



మండలంలోని వంగపల్లి నుంచి వల్లంపట్ల, ఉప్పరోనిగడ్డ, గ్రామాలకు బీటీ రోడ్డు మంజూరు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్ డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని ధర్మారం, వంగపల్లి, గ్రామాల్లో ఆ పార్టీ శాఖ మహాసభల సందర్భంగా ఎర్రజెండాలు ఎగురవేసి అనంతరం మహాసభలు నిర్వహించడం జరిగింది. ఈ మహాసభలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ధర్మారం, గ్రామము నుంచి రేబర్తి, గ్రామానికి బీటీ రోడ్డు మంజూరు చేయాలని, వంగపల్లి నుంచి వల్లంపట్లకు వంగపల్లి నుంచి ఉప్పరోని గడ్డకు రోడ్లు లేక ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతూ ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. నిత్యం ప్రజలు తిరిగే రోడ్లను వదిలిపెట్టి జన సంచారం చేయని లద్నూరు, వంగపల్లి, గ్రామాల మధ్య బీటి రోడ్డు మంజూరు చేయడం అధికారులు ఎవరి ప్రయోజనం కోసం పనిచేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకొని బీటీ రోడ్లను మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి, చొప్పరి రవికుమార్, గుడ్ల రమేష్, కింగర్ల సత్తయ్య, కింగర్ల రాజన్న, శ్రీను, ఐలయ్య, జక్కుల ఎల్లయ్య, కొండూరి లక్ష్మణ్, బియ్య రాజయ్య కనకా రెడ్డి, ఐలయ్య మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు

ప్రజాస్వామ్య పాలన ముసుగులో ప్రజా వ్యతిరేక విధానాలు


- మార్క్సిజమే మానవాళి విముక్తికి మార్గం
- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో


నవతెలంగాణ-చేర్యాల



ప్రజాస్వామ్య పాలన ముసుగులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నాయని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో విమర్శించారు. మండలం వీరన్నపేట గ్రామంలో గురువారం పార్టీ జెండాను సీనియర్ నాయకులు ఎండి. కరీం ఆవిష్కరించి, పార్టీ గ్రామ శాఖ మహాసభ బైరలింగం అధ్యక్షతన జరిపారు. మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ దేశ సంపదను ప్రయివేటీకరణ పేరుతో సంపన్నులకు కట్టబెడుతూ ప్రజల హక్కులను కాలరాస్తున్నాయన్నారు. మార్క్సిజం చూపే సమ సమాజ మార్గం నేడు అత్యంత అవసరమని, మార్క్సిజం సిద్ధాంత పోరాట మార్గంతోనే ప్రజలకు విముక్తి లభిస్తుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వల్ల నేడు ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, యువతకు ఉపాధి, రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరలు లేక, కార్మికులకు కనీస వేతనాలు అమలు కాక అప్పులు తీర్చలేక అనేక కుటుంబాలు బజారు పాలవుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. మెరుగైన విద్య, వైద్యం, సరియైన ఉపాధి అందించని పాలకుల విధా నాల పట్ల ప్రజలు విసుగు చెందుతున్నారని అన్నారు. ఈ ప్రజా వ్యతిరేక విధానాలకు స్వస్తి చెప్పే మార్గమే మార్క్సిజమని, ఈ మార్క్సిజం సిద్ధాంతం వెలుగులో ప్రజా పోరాటాల ద్వారా ప్రజల సమస్యలు పరిష్కరించబడతాయని పేర్కొన్నారు. మార్క్సిజం వెలుగులో తమ పార్టీ నిర్వహించే పోరాటాల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. వీరన్నపేట స్టేజి నుంచి చుంచనకోట వరకు బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని, గ్రామంలోని ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, పెన్షన్లు, రేషన్ కార్డులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గత పదేండ్లుగా ప్రభుత్వమే దీనికి పరిష్కారం చూపుతుందని ఎదురుచూస్తున్నప్పటికి కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం ప్రకటనలు చేస్తూ లబ్దిదారులను పట్టించుకోవ డంలేదన్నారు. ఈ మహాసభలో ఆ పార్టీ గ్రామ శాఖ నూతన కార్యదర్శిగా పొన్నమైన సిద్ధులు, గ్రామ సోషల్ మీడియా ఇంచార్జిగా సూర్ల శ్రీశైలంను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు గొరై శ్రీనివాస్, రేపాక కుమార్, గుండ్ర రవీందర్, శిమ్మ చంద్రం, బంగారి గళ్ళ శ్రీనివాస్, శెట్టి సాయిబాబా, గౌండ్ల పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా వంగను గెలిపించుకోవాలి





నవతెలంగాణ-మర్కుక్

మెదక్, నిజామబాద్, అదిలాబాద్, కరీంనగర్, ఉపాధ్యాయ నియోజకవర్గానికి పీఆర్టీయూ టీఎస్ అధికార అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి కి మద్దతుగా గురువారం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల పాములపర్తి , మర్కుక్ చేబర్తి కేజీబీవీ పాఠశాలల్లో ఉపాధ్యాయ ఓటర్ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు పీఆర్టీయూ టీఎస్ మర్కుక్ అధ్యక్షులు రేబల్లి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి తుమ్మ కుమార్‌లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1 నవంబర్ 2018 నుండి 31 అక్టోబర్ 2024 వరకు ఆరేండ్లల్లో మూడేండ్లు హైస్కూల్, జూనియర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీలు, కేజీబీవీ పాఠశాలలు, మోడల్ స్కూల్, గురుకులాల్లో, విద్యాబోధన చేస్తున్న సిబ్బంది అందరూ ఓటర్ నమోదు చేసుకోవాలన్నారు.అర్హులు అందరూ ఓటర్ నమోదు చేసుకొని మొదటి ప్రాధాన్యత ఓటుతో ఆయనను గెలిపించుకోవాలి పిలుపునిచ్చినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు షాబుద్దీన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గణేష్ యాదిరెడ్డి, సీనియర్ నాయకులు వెంకటేశ్వర రెడ్డి, రమణారావు, మండల మహిళా కార్యదర్శి భూజాత, మండల ఆర్గనైజ్ కార్యదర్శి కృష్ణ ,తదితరులున్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట

మెదక్, నిజామబాద్, అదిలాబాద్, కరీంనగర్, ఉపాధ్యాయ నియోజకవర్గానికి పీఆర్‌టీయూ టీఎస్ అధికార అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డికి మద్దతుగా జెడ్పీహెచ్ఎస్ పొన్నాల పాఠశాలలో ఓటర్ నమోదు కార్యక్రమాన్ని ఆ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మల్లుగారి ఇంద్రసేనారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018 నవంబర్ 1 నుంచి 2024 అక్టోబర్ 31 వరకు ఆరేండ్లలో మూడేండ్లు హై స్కూల్, జూనియర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీలు, కేజీబీవీ పాఠశాలలు, మోడల్ స్కూల్, గురుకులాల్లో విద్యాబోధన చేస్తున్న సిబ్బంది అందరూ ఓటర్ నమోదుకు అర్హులన్నారు. అందరూ ఓటర్ నమోదు చేసుకొని, మొదటి ప్రాధాన్యత ఓటుతో వంగను గెలిపించుకోవాలి అని పిలుపునిచ్చినారు.

అక్రమ కబ్జాల కోసం పేదలను అడ్డుపెడుతున్న బీఆర్ఎస్

- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి




నవతెలంగాణ-గజ్వేల్

అక్రమ కబ్జాలు కాపాడుకునేందుకు పేదలను బీఆర్ఎస్ నాయకులు అడ్డుపెట్టుకుంటున్నారని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి విమర్శించారు. గురువారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని గజ్వేల్ ఆర్అండ్ఆర్ కాలనీ, ఏటిగడ్డ కిష్టాపూర్, మోగుల చెరువు తండాకు చెందిన బీఆర్ఎస్ శ్రేణులు సుమారు 60 మంది కార్యకర్తలు గురువారం కాంగ్రెస్‌లో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులు నాయకులు అనేక చోట్ల కబ్జాలు చేశారని వాటిని కాపాడుకునేందుకు నానా తంటాలు పడుతున్నారని అన్నారు. మూసి సుందరీకరణతో పాటు సాగు విస్తీర్ణం పెంచేందుకు ప్రభుత్వం దృష్టి సారించగా, బీఆర్ఎస్ నేతల కబ్జాలు బయటపడతాయనే భయంతో గుర్తించిన పేదలను తప్పుదారి పట్టిస్తున్నట్లు తెలిపారు. అయితే మూసి ప్రక్షాళనతో నష్టపోతున్న వారికి ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా నిలుస్తూ ఆదుకుంటుండగా, కేటీఆర్, హరీశ్‌రావులు జీర్ణించుకోలేక పోతున్నట్లు విమర్శించారు. పార్టీలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు, గౌరవం ఉంటుందని చెప్పారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రజలతో మమేకమై పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడిపల్లి భాస్కర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరసిం హారెడ్డి, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్, సత్తయ్య, అజ్గార్, డప్పు గణేష్, అంజత్, కిష్ట రెడ్డి తదతరులు పాల్గొన్నారు

కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి




నవతెలంగాణ-రాయపోల్

ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించి, దళారి వ్యవస్థకు ఆస్కారం లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. గురువారందౌల్తాబాద్ మండలంలోని దీపాయంపల్లి, శేరిపల్లి బందారం గ్రామాల్లో పీఏసీఎస్ వద్ద కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో 10 సంవత్సరాలలో ఎక్కడ కూడా రైతులకు ఇబ్బంది లేకుండా ఐకేపీ మహిళా సంఘాల ద్వారా పీఏసీఎస్ ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేయడం జరిగిందని, కేంద్రాల్లో సరిపడు ధాన్యం బస్తాలు, లారీలు ఏర్పాటు చేసి రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి సరియైన సమయానికి రైతుల ఖాతాలో డబ్బులు జమ చేసి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. అదే తరహాలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బాధ్యత తీసుకోవాలన్నారు. సన్న రకం ఏ గ్రేడ్ వరి ధాన్యానికి రూ.2320, దొడ్డు రకం బి గ్రేడ్ వరి ధాన్యానికి రూ.2300 మద్దతు ధరను చెల్లించడం జరుగుతుందని రైతులు దళారులను మోసపోవద్దన్నారు. అలాగే రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన ఎన్నికల హామీ ప్రకారం ప్రతి క్వింటాలకు రూ.500 బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. కేవలం సమ్మె వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామని ప్రకటించడం మాట తప్పడమే అన్నారు. మహిళ సంఘాలు, రైతులు సహకరించి అధికారులు కూడా రైతులకి ఎక్కడ ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ వెంకట్ రెడ్డి, దౌల్తాబాద్ బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సయ్యద్ రహీముద్దీన్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు పడాల రాములు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు కొండాపూర్ రాజిరెడ్డి, దుబ్బాక నియోజకవర్గం బీసీ సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్, మాజా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు బండారు దేవేందర్, బీఆర్ఎస్ నాయకులు స్టీవెన్ రెడ్డి, నర్రా రాజేందర్, డప్పు శివరాజ్, పీఏసీఎస్ కార్యదర్శి మల్లేశం, కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు, పాల్గొన్నారు

పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

నవతెలంగాణ-సిద్దిపేట




గత మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ లను తక్షణమే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగళ్ల నరేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ ప్రయివేట్ డిగ్రీ, పిజీ కళాశాలలు ఈ నెల 14 నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక బంద్‌ను నిర్వహిస్తుందని, దీనివల్ల విద్యార్థుల తీవ్రంగా నష్టపోతున్నారని, తక్షణమే ప్రభుత్వం స్పందించి రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న బకాలయిలను విడుదల చేయాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు నిర్మించకుండా సమకృత గురుకులాలు ఎలా నిర్వహిస్తారన్నారు. రాష్ట్రంలో అద్దె భవనాల యాజమాన్య సంఘం కూడా ప్రభుత్వం అద్దె బకాయిలు చెల్లించడం లేదని భవనాలకు తాళాలు వేస్తే, గురుకుల పాఠశాల విద్యార్థులు రోడ్డున పడ్డారని, విద్యా రంగాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాణోత్ నవీన్, జేరిపోతుల గణేష్, సురేష్‌లు ఉన్నారు.

20న బీఆర్ఎస్ అలాయ్ బలాయ్

-బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కనగండ్ల తిరుపతి


నవతెలంగాణ-బెజ్జంకి



20న మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అధ్వర్యంలో నిర్వహించనున్న మానకొండూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ కుటుంబ సభ్యుల అలాయ్ బలాయ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా నాయకుడు కనగండ్ల తిరుపతి గురువారం పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి సాయిరాం పంక్షన్ హాల్ యందు నిర్వహిస్తున్న అలాయ్ బలాయ్ కార్యక్రమానికి మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ముఖ్య అతిథిగా హజరవుతున్నారని, బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున హజరవ్వాలని తిరుపతి కోరారు.

ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు


నవతెలంగాణ-చేర్యాల



వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా గురువారం చేర్యాల పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో వాల్మీకి మహర్షి చిత్ర పటానికి మున్సిపల్ చైర్ పర్సన్ పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, కౌన్సిలర్లు మంగోలు చంటి, ఆడెపు నరేందర్, సీనియర్ అసిస్టెంట్ కృష్ణ, వార్డ్ ఆఫీసర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

పలువురిని పరామర్శించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి


నవతెలంగాణ-మిరుదొడ్డి



అక్బర్ పేట-భూంపల్లి మండలంలోని బేగంపేట గ్రామంలో ఇటీవల మరణించిన అన్నబోయిన మల్లేశం కుటుంబ సభ్యులను కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుక్క కాటుకు ఇటీవల ప్రమాదానికి గురైన చిన్నారి అన్షితను పరామర్శించి వారి కుటుంబ సభ్యులు మనోధైర్యంగా ఉండాలని చెప్పారు. చిన్నారి ఆరోగ్యం పరిస్థితిని గమనించి ఎప్పటికప్పుడు వైద్యులను సంప్రదించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని కుటుంబ సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి కోనపురం బాలు యాదవ్, బేగంపేట మాజీ సర్పంచ్ అనసూయ ప్రతాప్, కడవెరుగు రమేష్, ఫిషర్ మెన్ మండల అధ్యక్షుడు అన్నబోయిన చంద్రశేఖర్, టెలికం మాజీ బోర్డు మెంబర్ పాతూరి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలి


నవతెలంగాణ-దుబ్బాక



అసెంబ్లీ ఎన్నికల్లో ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని, పెండింగ్ డీఏలను విడుదల చేయాలని టీపీటీఎఫ్ సీనియర్ నాయకులు జీ.తిరుపతిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ, ఉద్యోగులకు నష్టం చేకూర్చే సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్నే పునరుద్ధరించాలని కోరారు. గురువారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో టీపీటీఎఫ్ సభ్యత నమోదు చేపట్టారు. ఆ తర్వాత ఉపాధ్యాయుల సమస్యలను తెలుసుకున్నారు. ఆయన వెంట రాష్ట్ర కౌన్సిలర్ జానకి రాములు, జిల్లా ఉపాధ్యక్షులు నర్సింహారెడ్డి, మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు రవీందర్ రెడ్డి, రాజు, నాయకులు గోపాల్ రెడ్డి, యాదగిరి, సాదక్ పాషా, నరేష్, ప్రధానోపాధ్యాయులు జమీర్ మోహి, శ్రీనివాస్, పలువురున్నారు.

ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే ధాన్యం విక్రయించాలి


నవతెలంగాణ-సిద్దిపేటరూరల్



రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కోనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధరను పొందాలని ఐకేపీ సీసీ భాగ్యలక్ష్మి రైతులకు సూచించారు. గురువారం సిద్దిపేట రూరల్ మండలం సీతారాంపల్లి, చింతమడక గ్రామాల్లో ధాన్యం కోనుగోలు కేంద్రాని ప్రారంబించారు. ఈ సందర్భంగా సీసీ మాట్లాడుతూ రైతులు ధాన్యం కోనుగోలు కేంద్రాని తీసుకు వచ్చే ముందే వ్యవసాయ పొలాల వద్ద ఆరబెట్టి తీసుకురావాలని సూచించారు. ధాన్యం క్వింటాలుకు ఎ గ్రేడ్ రకం రూ.2320లు, కామన్ గ్రేడ్ రకం రూ.2300లు ప్రభుత్వం మద్దతు ధరను అందించడం జరుగుతుందని చెప్పారు. ధాన్యం విక్రయించే రైతులు పట్టాదారు పాసు పూస్తకం, అధార్ కార్డు, బ్యాంకు ఖాత పూస్తకం జీరాక్స్, ఏఈవో ధృవికరణ పత్రం ధాన్యం కోనుగోలు కేంద్రంలో అందజేయాలని చెప్పారు. రైతులకు అందుబాటులోనే గ్రామాల్లో ధాన్యం కోనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేష్, ఎఈవో భూవన చంద్రిక, మహిళ సంఘాల నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ బుక్కుల బహుకరణ


నవతెలంగాణ-దుబ్బాక



దుబ్బాక మున్సిపల్ పరిధిలోని ధర్మాజీపేట వార్డులో జడ్పీహెచ్ఎస్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న చీకోటి చంద్రశేఖర్ తన జన్మదిన సందర్భంగా గురువారం పాఠశాల విద్యార్థులకు హెడ్మాస్టర్ ఎండీ సాదత్ అలీ చేతుల మీదుగా నోట్ బుక్కులు,పెన్నులను బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి నుంచి ప్రతిరోజు పాఠశాలకు వచ్చే విద్యార్థులకు సైతం బహుమతులు అందజేస్తానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయనను హెచ్ఎం సాధత్ అలీ తో పాటు ఉపాధ్యాయులు అభినందించారు. ఉపాధ్యాయులు వెంకట కృష్ణమాచారి, కృష్ణమూర్తి, శ్రీనివాస్ రెడ్డి, బాలకృష్ణ, అశోక్, సీఆర్పీ నవీన్ ఉన్నారు.

బాధిత కుటుంబానికి సహచర ఉద్యోగుల ఆర్థిక చేయూత


నవతెలంగాణ-దుబ్బాక



దుబ్బాక 108 వాహనంలో డ్రైవర్‌గా పనిచేస్తూ మరణించిన కైరంకొండ లింగం కుటుంబానికి సహచర ఉద్యోగులు ఆర్థిక చేయుతను అందించారు. రాష్ట్ర 108,102, ఎఫ్ఎస్‌హెచ్ ఉద్యోగులు కలిసి రూ.2,09,535 ల నగదును తెలంగాణ రాష్ట్ర 108 ఉద్యోగుల సంఘం అధ్యక్షు డు బాలాజీ నాయక్, ఉమ్మడి మెదక్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ జనార్ధన్, సిద్దిపేట జిల్లా ఎగ్జిక్యూటివ్ ఆఫ్రోజ్ గురువారం బాధిత కుటుంబానికి అందజేశారు. వారి వెంట సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు రవీందర్, దుబ్బాక 108 సిబ్బంది ఎల్లప్ప, ప్రభాకర్, నాగరాజు, స్వామి, జిల్లా ఉద్యోగులు ఉన్నారు.

రైతుల కష్టాలు ఎమ్మెల్యేకు పట్టవా..?

నవతెలంగాణ -దుబ్బాక



ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డికి తన సొంత వ్యాపారాలపై ఉన్న శ్రద్ధ దుబ్బాక నియోజకవర్గ ప్రజలపై లేదని ఎమ్మెల్యేకు రైతుల కష్టాలు పట్టవా..? అని పీఏసీఎస్ వైస్ చైర్మెన్ కాల్వ నరేష్ ప్రశ్నించారు. రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించగా నియోజకవర్గమైన కేంద్రమైన దుబ్బాకలో కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే నేటికీ ప్రారంభించకపోవడం బాధాకరమన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో పీఏసీ ఎస్ డైరెక్టర్లు బోయ యాదగిరి, గజబీంకర్ బాలరాజు, కాసం బాల్ రెడ్డి, డీసీసీ డైరెక్టర్ పూస దశరథంలతో కలిసి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కాంగ్రెస్ నేతలు అనంతుల శ్రీనివాస్, సర్మేట ఏసురెడ్డి, కొంగర రవి, పాల్గొన్నారు.

నవతెలంగాణ

వాటర్ ప్యూరిఫైయర్ బహుకరణ



- కృతజ్ఞతలు తెలిపిన తిమ్మాపూర్ హై స్కూల్ యాజమాన్యం

నవతెలంగాణ-దుబ్బాక రూరల్

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల పరిధిలోని తిమ్మాపూర్ హై స్కూల్ కి రూ.20 వేల విలువ గల వాటర్ ప్యూరిఫైయర్ ను గురువారం తీపిరెడ్డి స్వాతి రవీందర్ రెడ్డి దంపతులు అందజేశారు. శుక్రవారం తన 40వ పుట్టిన రోజు సందర్భంగా పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ బహుకరించడం చాలా సంతోషకరంగా ఉందని తీపిరెడ్డి స్వాతి అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెంటయ్య వారికి విద్యార్థుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విద్యార్థులు ముందస్తుగా డోనర్ స్వాతికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తీపిరెడ్డి విజయ రంగారెడ్డి, భూపతి రెడ్డి దంపతులు, టీఈఎఫ్ తీపి రెడ్డి మల్లారెడ్డి, పాఠశాల యాజమాన్యం ఉన్నారు.

అద్భుత రామాయణ సృష్టికర్త వాల్మీకి మహర్షి

నవతెలంగాణ-గజ్వేల్



రామాయణాన్ని రచించిన వాల్మీకి మహర్షి జయంతి పురస్కరించుకుని వినూతన కళతో చాయ్ పత్తి (టీపొడి) ఉపయోగించి వాల్మీకి అద్భుత రూపాన్ని రూపొందించారు. గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి రామకోటి రామరాజు చిత్రీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పక్షి ధ్ణుఖం చూసి జాలువారిన శ్లోకంతో బోయవాడు మహాకవి వాల్మీకిగా రూపుదాల్చి అద్భుతమైన రామాయణ మహా కావ్యాన్ని లిఖించి అందరి గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయిన మహానుభావులు వాల్మీకి మహర్షి అన్నారు. పితృవాక్య పరిపాలన, ఒకే భార్య, ఒకే బాణం, ఒకే మారు అనేది రామాయణం నుంచే వచ్చిందన్నారు. మర్యాద పురుషోత్తముడు శ్రీరాముడి దివ్య చరిత్రను సంపూర్ణ మానవాళికి పరిచయం చేసిన ఆదికవి వాల్మీకి అని అన్నారు. సూర్య చంద్రులు ఉన్నంత వరకు మర్చిపోరన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-ములుగు



మండల కేంద్రమైన ములుగు గ్రామానికి చెందిన చెంది బోదమ్మ బుధవారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కడపల నరసింహా రెడ్డి గురువారం ఉదయం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట జిల్లా కో ఆప్షన్ నెంబర్ సలీం, చాకలి రాజు, బుడిగే సంజీవులు, సుతారి మహంకాళి, మంద వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

రాఘవాపూర్‌లో పార్టీ సభ్యత్వ నమోదు



- బీజేపి జిల్లా అధ్యక్షులు గంగాడి మోహన్ రెడ్డి

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

మండలంలోని రాఘవాపూర్ గ్రామంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంను గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర సంక్షేమ పథకాలు పార్టీ కార్యకర్త గడప గడపకి తీసుకెళ్ళాలని దిశా నిర్దేశం చేశారు. ప్రతీ బూత్ స్థాయి నాయకులు నుంచి మండల, జిల్లా, రాష్ట్ర నాయకుల వరకు అందరు సభ్యత్వంలో పాల్గొని, దాని కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అన్నసరం సురేష్ గౌడ్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు తిరుమల రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి రమేష్ గౌడ్, జిల్లా మెడికల్ సెల్ కన్వీనర్ శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు నవీన్, త్రిలోచన్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు యాదగిరి, కిసాన్ మోర్చా సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ బైతి తిరుపతి, నాయకులు కమ్మ శ్రీనివాస్, కనకయ్య, సత్యం, శివ, సాయి, తదితరులు పాల్గొన్నారు.

శామ్ సంగ్ కార్మికుల పోరాటం దేశ శ్రామిక వర్గ పోరాటాలకు ఆదర్శం

- సీఐటీయూ సిద్దిపేటజిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి



నవతెలంగాణ-గజ్వేల్

తమిళనాడులోని కాంచీపురం జిల్లా పెరంబదూర్ ప్లాంటులో 37 రోజులపాటు సాగిన శామ్ సంగ్ కార్మికుల వీరోచిత పోరాటం దేశ శ్రామిక వర్గ పోరాటాలకు ఆదర్శమని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి అన్నారు. గురువారం ఆయన ఇంటిలో విలేకరులతో మాట్లాడుతూ శామ్ సంగ్ కార్మికులు వారి సమస్యల పరిష్కారం కోసం, వేతనాల పెరుగుదల కోసం, యూనియన్ కృషి చేసిందన్నారు. యూనియన్ ను గుర్తించకుండా కార్మికులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్న సందర్భంలో కార్మికులందరూ ఐక్యంగా సెప్టెంబర్ 15 వ తేది నుంచి సమ్మె ప్రారంభించి విజయం సాధించినట్లు ఆయన గుర్తు చేశారు. శామ్ సంగ్ ఇండియా వర్కర్స్ యూనియన్‌గా ఏర్పడిన తర్వాత చాలామంది కార్మికుల వేతనం కోల్పోవడమే కాకుండా యాజమాన్య బెదిరింపులు పోలీసుల అరెస్టులు అనేక చిత్రహింసలను వీరోచితంగా ధైర్యంగా ఎదుర్కొని కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వేతనాలు పెంచాలని యూనియన్ ను గుర్తించాలని డిమాండ్ చేసిందన్నారు. చేసిన పోరాటం అక్కడి ప్రభుత్వ యంత్రాంగాన్ని, ప్రభుత్వ లోని మంత్రులను సైతం కదిలించిందన్నారు. చివరకు ప్రభుత్వం జోక్యం చేసుకొని కార్మిక శాఖ మంత్రి కార్మిక శాఖ అధికారులతో యూనియన్ నాయకత్వంతో చర్చలు జరిపి యూనియన్ ను గుర్తిస్తున్నామని అన్నారు. అనంతరం అక్టోబర్ 16 వ తేది న జరిగిన యూనియన్ జనరల్ బాడీ సమావేశంలో సమ్మె విరమిస్తున్నట్లు ఆయన చెప్పారు. సమ్మెలో పాల్గొన్న కార్మికులపై ఎలాంటి చర్యలు ఉండవని యాజమాన్యం బేషరత్తుగా ప్రకటించి గుర్తించిన కార్మిక యూనియన్‌తో చర్చలు జరిపి సమస్యల పరిష్కారానికి, వేతనాల పెంపుదలకు చర్చల ద్వారా కృషి చేస్తామని అంగీకారం తెలిపినట్లు గుర్తు చేశారు. ఈ పోరాటానికి నాయకత్వం వహించిన సీఐటీయూకి, మద్దతు ప్రకటించిన ప్రజా సంఘాలకు, వామపక్ష పార్టీలకు కృతజ్ఞతలు తెలిపారు.

మృతుని కుంటుంబానికి పలువురు పరామర్శ



నవతెలంగాణ-తొగుట

మండలంలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన పుల్లనోల్ల పుల్లయ్య అనారోగ్యంతో బాధపడుతూ సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రం మరణించాడు. గురువారం విషయం తెలుసుకొన్న బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పుల్లయ్య మృతదేహనికి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పుల్లయ్య మరణం బాధాకరమని, కుటుంబీకులను ఓదార్చి తన వంతుగా రూ.3వేలు ఆర్థిక సాయం అందించారు. పరామర్శించిన వారిలో గ్రామ పార్టీ అధ్యక్షులు పులిగారి శివయ్య, నాయకులు పిట్ల వెంకటయ్య, బండారు స్వామి గౌడ్, సుతారి రాములు, ఈదుగాళ్ల పర్శరాములు, లక్ష్మణ్, ఎర్రోళ్ల చంద్రం, కల్లెపు నరేష్, పులిగారి స్వామి, రాంబాబు, స్వామి, శ్రీనివాస్, జహంగీర్, అజాం, యాదగిరి తదితరులు ఉన్నారు.

అంత్యక్రియలకు స్నేహితులు ఆర్థిక సాయం

పుల్లనోల్ల పుల్లయ్య అకాల మరణం పట్ల పదవ తరగతి స్నేహితులు విచారం వ్యక్తం చేశారు. వారి



కుటుంబాన్ని పరామర్శించి రూ. 4400 ఆర్థిక సాయం అందించి అండగా నిలిచారు. కార్యక్రమంలో సతీష్, అజాం, సందీప్, రాజు, నర్సింలు, నాగరా జు, అనిల్, సంపత్, రమేష్, తదితరులు ఉన్నారు

కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు బెజనమైన అనిల్

కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు బెజనమైన అనిల్



పరామర్శకుటుంబ సభ్యులను పరామర్శించి, పంది రాజు పంపించిన రూ. 3వేల ఆర్థిక సాయం అందించారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పరామర్శించిన వారిలో గ్రామ పార్టీ అధ్యక్షులు సంతోష్, మైనార్టీ సెల్ అధ్యక్షులు షఫీ, ఎస్సీ సెల్ అధ్యక్షులు స్వామి, సీనియర్ నాయకులు బెజ్జనబోయిన రాములు, పోతరాజు రవి, ఏళ్ళం, కళేపు రాజు, స్వామి చరణ్, మురళీ, యువజన నాయకులు ప్రశాంత్ తదితరాలు పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీ కంకణాల నర్సింలు పరామర్శ



బాధిత కుటుంబానికి అండగా ఉంటాం మాజీ ఎంపీటీసీ కంకణాల నర్సింలు అన్నారు. ఎర్రోళ్ల పుల్లయ్య కుటుంబాన్ని పరామర్శించి రూ.2500, కత్తుల రమేష్ రూ.2వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో సందీప్, ప్రశాంత్, భీమరి స్వామి, ఈప్ప స్వామి, బండకాడి సత్తాగౌడ్, ఎర్రోళ్ల చంద్రం తదితరులు పాల్గొన్నారు.

హరిషన్నపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు



నవతెలంగాణ-సిద్దిపేట

మాజీ మంత్రి హరీషన్నపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని బీఆర్ఎస్ నాయకులు సాయి ప్రేమ్, చాంద్‌లు అన్నారు. గురువారం వారు మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటీల విషయంలో అనవసరంగా రాజకీయం చేయొద్దని హితవు పలికారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తామన్న అభివృద్ధి సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు త్వరగా అందించే విధంగా ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి, ప్రజలకు మేలుచేయాలన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ఎంపిక చేయడానికి మాత్రమే ఈ ఇందిరమ్మ కమిటీలు పని చేస్తాయని గుర్తు చేశారు. మీ సొంత ప్రయోజనాల కోసం కావాలంటే మీ గాంధీ భవన్‌లో కమిటీలు వేసుకోండి అంతేకానీ ప్రజలను మోసం చేస్తాం, అర్హులకు అన్యాయం చేస్తామంటే చూస్తూ ఊరుకోము అని తెలిపారు. గృహ లక్ష్మి పథకంలో భాగంగా ఇచ్చిన ప్రొసీడింగ్ లను పరిగణనలోకి తీసుకోవాలనీ, ప్రొసీడింగ్ అందుకున్న వారు ఇంటి నిర్మాణం కూడా చేసుకున్నారని, అలాంటి వారికి ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నరేష్, మజార్ పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

నవతెలంగాణ-రాయపోల్



విశ్వం ఉన్నంత వరకు రామాయణం వాల్మీకి చరిత్ర ఉంటుందని, వాల్మీకి మహర్షి జయంతిని ప్రభుత్వం అధికారి కంగా నిర్వహించడం గర్వించదగ్గ విషయమని మహర్షి వాల్మీకి బోయ సంఘం మండల అధ్యక్షులు మన్నె రాజు అన్నారు. గురువారం రాయపోల్ మండలం రామారం గ్రామంలో మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ఇతిహాసాల్లో మొదటిది రామాయణం. అలాంటి రామాయణాన్ని రచించింది ఒక బోయ కులానికి చెందిన వాల్మీకి. ఆయన స్ఫూర్తితో అనేక మంది రచయితలుగా, కవులుగా మారారు. ఇలాంటి గొప్ప వారి చరిత్రల గురించి తెలుసుకోవడం నేటి తరానికి చాలా అవసరమని తెలిపారు. వాల్మీకి మహర్షి రామాయణాన్ని రచించి అందరి దృష్టిలో చిరస్థాయిగా నిలిచిపోయాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహర్షి వాల్మీకి బోయ సంఘం మండల ఉపాధ్యక్షులు మన్నె శ్రీనివాస్, కుల సంఘ నాయకులు పాల్గొన్నారు..

మైనార్టీలను విస్మరిస్తున్న ప్రభుత్వం

నవతెలంగాణ-గజ్వేల్



ప్రభుత్వం మైనార్టీలను విస్మరిస్తున్నదని బీఆర్ఎస్ సిద్దిపేట జిల్లా మైనార్టీ నాయకులు విరాహసత్ అలీ అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కేసీఆర్ మైనార్టీలకు పెద్దపీట వేసినట్లు గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల విషయంలో నిర్లక్ష్యంగా వ్యహరిస్తుందన్నారు. పండగలకు ప్రభుత్వం కానుకలు కూడా మర్చిపోయిందని అన్నారు. కేసీఆర్ రంజాన్ ఇతర పండుగలకు కానుకలు అందించినట్లు తెలిపారు. బతుకమ్మ పండుగకు మహిళలకు చీరలు పంపిణీ కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మర్చిపోవడం విడ్డూరంగా ఉందన్నారు. గత పది సంవత్సరాలుగా రంజాన్, క్రిస్మస్, బతుకమ్మ పండుగకు కానుకలు ఇచ్చిన ఘనత కేసిఆర్కే దక్కిందన్నారు.

రోడ్డుకిరువైపుల శుభ్రం చేసిన బీజేపీ నాయకులు

నవతెలంగాణ-గజ్వేల్



గత ఏడాది కాలంగా గజ్వేల్ మండలం అక్కరం, రిమ్మనగూడ గ్రామాల మధ్య రోడ్డుకి ఇరువైపులా సర్కారు తుమ్మల వల్ల ప్రజలకు ఇబ్బందులు వస్తున్నాయని స్థానిక బీ జే పీ నాయకులు అరవిందు, రాజు, సాయి కిరణ్ తదితరులు జేసీబీద్వారా సర్కార్ తుమ్మలను తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేకసార్లు మండల స్థాయి అధికారుల దృష్టికి తీసుకుపోయిన ఫలితం లేకపోయిందన్నారు. దీంతో తామే ప్రజల ఇబ్బందులను గమనించి సర్కారు తుమ్మలను తొలగిస్తున్నామని వారు పేర్కొన్నారు. మండల పరిధిలోని రిమ్మనగూడ, అక్కరాం గ్రామాల మధ్యనే కాకుండా ఇతర గ్రామాలలో కూడా ఇదే పరిస్థితి ఉందని మండల స్థాయి అధికారులు వెంటనే స్పందించి తొలగించాలని వారు డిమాండ్ చేశారు.

విద్యార్థులకు నష్టం వాటిల్లేలా వ్యవహరిస్తే చర్యలు







నవతెలంగాణ-జహీరాబాద్

విద్యార్థులకు నష్టం వాటిల్లేలా గురుకులాలు, కళాశాలలను మూసివేసి ఆందోళనలు చేపడితే భవన యజమానులు, విద్యాసంస్థలపై ప్రభుత్వపరంగా చర్యలు తప్పవని మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. గురువారం జహీరాబాద్‌లో ఎంపీ సురేష్ షెట్కార్ క్యాంపు కార్యాలయాన్ని మంత్రి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం జరిగిన యంలో ఆయన మాట్లాడుతూ ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ బకాయిలపై కళాశాల యాజమాన్యాలు, అదే గురుకులాల భవనాల యజమానులు చేస్తున్న నిరసనలపై మంత్రి తీవ్రస్థాయిలో స్పందించారు. గత ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణ లేని కారణంగానే రాష్ట్రంలో ఈ పరిస్థితి దాపురించదన్నారు. ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ బకాయిలపై ప్రైవేటు విద్యాసంస్థలకు న్యాయబద్ధంగా నిరసన తెలిపే హక్కు ఉందన్నారు. విద్యాసంస్థలను మూసివేసి విద్యార్థులకు నష్టం కలిగించేలా నిరసనలు చేపడితే సంస్థల యాజమాన్యాలపై చర్యలు తప్పవన్నారు. భారాస నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు అద్దె గురుకులాలు, ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలతో ఆందోళనలు చేయిస్తుందని మంత్రి ఆరోపించారు. ఇలాంటి వారిపై చర్యలు చేపట్టేందుకు ఇప్పటికే జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు చర్యలకు ఆదేశాలు జారీ చేశామని అన్నారు. రాష్ట్రంలోని ఏ జిల్లా కేంద్రాలలో పార్టీ కార్యాలయాలు లేకపోతే అక్కడ ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వ ధరతో స్థలాలు కేటాయిస్తామన్నారు. ఇందుకుగాను పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు చొరవ తీసుకోవాలన్నారు. పార్లమెంట్ సభ్యులు క్యాంపు కార్యాలయాల ప్రారంభం మూలంగా ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు. తమ పార్టీ ఓడినా గెలిచినా అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల మధ్య ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే తమ లక్ష్యమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 15 నూతన బస్సులను కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. అందులో జహీరాబాద్ నియోజకవర్గానికి కేటాయించడం జరుగుతుందన్నారు. గత పది నెలల్లో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిన ఘనత తమ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు దేశంలో ఏ ప్రభుత్వం కూడా రెండు లక్షల లోపు రుణమాఫీ చేయలేదు కానీ తమ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు దాన్ని విజయవంతంగా చేయగలిగిందన్నారు ఎక్కడైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించేందుకు వ్యవసాయ శాఖ అధికారులకు ఎంపీడీవోలకు దరఖాస్తులు చేసుకోవాలని తెలియపరచడం జరిగిందన్నారు. 200 యూనిట్ల లోపు కరెంటు 500 కు సిలిండర్ రానటువంటి వాళ్ళు కూడా దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. శాసనసభ నియోజకవర్గాలలో పోటీ చేసి ఓటమిస్ చదువు చూసిన అభ్యర్థులు కూడా నియోజకవర్గాలలోనే కార్యాలయం ఏర్పాటు చేసి ప్రజాపాలనలో చేపడుతున్నటువంటి సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకు వెళ్లేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ మంత్రి డాక్టర్ ఏ చంద్రశేఖర్ ,మాజీ టీఎస్ ఐ డి సి చైర్మన్ మహమ్మద్ తన్వీర్, పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ ఉజ్వల్ రెడ్డి, నాయకులు భాస్కర్ రెడ్డి ,నరసింహారెడ్డి, శుక్రవారం రెడ్డి, మహంకాల్ సుభాష్ గుప్తా ,శ్రీకాంత్ రెడ్డి, జహంగీర్ ,రాములు నేత, మోతీరాం, సందీప్, నియోజకవర్గంలోని పార్టీ అధ్యక్షులు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి



నవతెలంగాణ-రాయికోడ్

రాయికోడ్ మండల కేంద్రమైన రాయికోడ్‌తో పాటు మహ్మద్ పూర్, పీపడపల్లి, ఇటికెపల్లి, కుశ్నూర్, గ్రామాల్లో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మహర్షి శ్రీవాల్మీకి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాయికోడ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చేవెళ్ళ. విఠల్ మాట్లాడుతూ బోయ కులంలో జన్మించిన వాల్మీకి మహర్షి రామాయణాన్ని రచించిన ఆదికవి అని అన్నారు. ముందుగా వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి పూజాకార్యక్రమాలు నిర్వహించి, పలు గ్రామాల్లో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆ మహనీయుడి సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు రాజు, ప్రధాన కార్యదర్శి గోపాల్, ముదిరాజ్ సంఘం నాయకులు మానయ్య, రాములు, రమేష్, రాజు తదితరులుపాల్గొన్నారు.

నవతెలంగాణ-న్యాల్‌కల్

రాజోల , ఖలీల్ పూర్ , న్యాల్ కల్ , తదితర గ్రామాల్లో వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వాల్మీకి జయంతి సందర్భంగా రాజోల గ్రామం నుండి గంగ్వార్ , మెటల్ కుంట , బసంతపూర్ , గ్రామాల మీదుగా యువకులు అధిక సంఖ్యలో బైక్‌లతో ర్యా, అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు.



చెరుకు దిగుబడిపై ఆసక్తి పెంచుకోవాలి



నవతెలంగాణ-న్యాల్ కల్

చెరుకు దిగుబడిపై పెంచుకోవాలని చెరకు ఫ్యాక్టరీ చైర్మన్ సచిన్ గోయల్, ప్రధాన శాస్త్రవేత్త మనేలు రైతులకు అవగాహన కల్పించారు. గురువారం గుంజేటి , రుక్మాపూర్ , హద్నూర్ , గ్రామాల్లో చెరుకు సాగు పద్ధతులపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీ చైర్మన్ సచిన్ గోయల్ , ప్రధాన శాస్త్రవేత్త మనేలు మాట్లాడుతూ మాటూర్ శివారులో కొత్తగా ప్రారంభం కానున్న గోదావరి గంగా ఆగ్రో ప్రొడక్ట్ చక్కెర ఫ్యాక్టరీ ప్రారంభానికి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నవంబర్ 8వ తేదీ నుంచి క్రషింగ్ ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే 2500 కెపాసిటి క్రషింగ్ చేస్తామన్నారు. హార్వెస్టింగ్ ట్రాన్స్పోర్ట్ సమకూరుస్తామని ఫ్యాక్టరీ ఎండి సచిన్ గోయల్ తెలిపారు. ఈ సమావేశంలో కేన్ జిఎం రవీందర్ రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ సిబ్బంది విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీనివాస్, ఆయా గ్రామాల రైతులు మాజీ జెడ్పిటిసి చంద్రప్ప , సతీష్ , వీరన్న , రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గురుదత్తను దర్శించుకున్న రాష్ట్ర స్పీకర్

నవతెలంగాణ-రామచంద్రాపురం:



రామచంద్రాపురంలోని ఎల్ఐజిలో గల గురుదత్త ఆశ్రమంలో గురువారం గణపతి సచ్చిదానంద స్వామిని రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదాలు తీసుకున్నారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించి ముందుకు సాగాలని గురుదత్త స్వామిని దర్శించి ఆశీర్వచనాలు తీసుకున్నట్లు స్పీకర్ తెలిపారు.

జిన్నారంలో వాల్మీకి మహర్షి జయంతి

నవ తెలంగాణ జిన్నారం



మండల కేంద్రమైన జిన్నారం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ప్రాంగణంలో గురువారం వాల్మీకి మహర్షి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిన్నారం ఎంపీడీవో కార్యాలయ సూపరిండెంట్ రఘు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అందోల్ తహసిల్దారుగా విష్ణు సాగర్

నవతెలంగాణ-జోగిపేట : అందుల్ తహసిల్దారుగా విష్ణు సాగర్ గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు. కంగ్టి మండలం నుంచి ఆయన బదిలీపై అందోల్‌కు వచ్చారు. ఇక్కడ ఇన్చార్జిగా వ్యవహరించిన చంద్రశేఖర్ బాధ్యతలు అప్పగించారు.

తపస్ మెదక్ జిల్లా మహిళా కార్యదర్శిగా విజయ

నవతెలంగాణ-తూప్రాన్



తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్)మెదక్ జిల్లా మహిళా కార్యదర్శిగా కె.విజయ ఎంపీపీఎస్ తాతా పాపాన్ పల్లి,తుప్రాన్ మండలానికి చెందిన మహిళా ఉపాధ్యాయురాలు ఎన్నికైనట్లు తపస్ మెదక్ జిల్లా అధ్యక్షులు జిడ్డి ఎల్లం,ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్ లు గురువారం రోజున విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా విజయ మాట్లాడుతూ జిల్లాలో తపస్ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని,సంఘము యొక్క రాష్ట్ర,జిల్లా శాఖ ఆదేశాలను పాటిస్తూ,ఉపాధ్యాయులకు, విద్యారంగానికి అవసరమైన సేవలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తపస్ సంఘ నాయకులు,ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

నవతెలంగాణ-రామచంద్రాపురం



రామచంద్రాపురం డివిజన్లో జరుగుతున్న అభివృద్ధి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తిచేయాలని స్థానిక కార్పొరేటర్ పుష్ప నగేష్ అధికారులను కోరారు. పట్టణంలోని వార్డు కార్యాలయంలో గురువారం కార్పొరేటర్ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ శ్రీనివాస్ నగర్ కాలనీ బస్సు రూట్‌లో సీసీ రోడ్, కాకతీయ నగర్లో సీసీ రోడ్ నిధులు మంజూరు కొరకు ప్రతిపాదనలు, ప్రారంభం అయి పూర్తి కానీ పనులు బాలవిహార్ పార్క్ పనులు, జ్యోతి నగర్లో బాక్స్ డ్రైన్ పనులు త్వరత్వరగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ విభాగ అధికారులను ఆదేశించారు. మయూరి నగర్లో 61.50 లక్షల సీసీ రోడ్ వారం రోజులలో ప్రారంభించాలన్నారు. రాయసముద్రం చెరువు అభివృద్ధి చేయిస్తానని మత్స్యకారులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ సురేష్, ఇరిగేషన్ డీఈ నళిని, ఏఈ పావని, ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ డీఈ నరేందర్, ఏఈ ప్రభు నాయకులు ఎల్వార్తి మల్లేశం, చిగురు శ్రీను, గాంధీ శ్రీను, ఈర్ల బాలరాజు, ఈర్ల జైపాల్, ఈర్ల శ్రీను, బైకన్ నవీన్ యాదవ్, ఈర్ల మహేష్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.